# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 99, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం -28 - జూన్ - 2025


## 'సెక్యులర్', 'సోషలిస్ట్' పదాలపై రగడ..
## ఆర్ఎస్ఎస్‌పై జైరాం రమేశ్ ఫైర్




రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర మాటల యుద్ధం

'లౌకిక', 'సోషలిస్ట్' పదాలపై ఆర్ఎస్ఎస్ నేత హొసబళె వ్యాఖ్యలు

సుప్రీంకోర్టు తీర్పును గుర్తు చేస్తూ ఆర్ఎస్ఎస్‌పై వ్యంగ్యాస్త్రాలు

## చైనాతో సరిహద్దు వివాదానికి ముగింపు..
## నాలుగు సూత్రాలు ప్రతిపాదించిన భారత్




చైనాతో సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారానికి భారత్ చొరవ

నాలుగు సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ఎస్సీఓ సమావేశంలో భేటీ

## వస్తున్నాయొస్తున్నాయ్.. జగన్నాథ రథ చక్రాలొస్తున్నాయ్..

వైభవంగా ప్రారంభమైన పూరీలో జగన్నాథ రథయాత్ర

జగన్నాథుని దర్శనం కోసం లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు




సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో గుండిచా ఆలయానికి జగన్నాథుడి ప్రయాణం

ఐదంచెల భద్రత.. 10,000 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు




## మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

మావోల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి

జీవో 49ను తాను మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నానని స్పష్టం

ఆదివాసుల జోలికి వెళ్లొద్దని అటవీ అధికారులకు ఆదేశాలిచ్చామన్న సీతక్క

## విషయం లేనందువల్లే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారు: హరీశ్ రావు

- బనకచర్ల అంశాన్ని రేవంత్ పక్కన పెడుతున్నారన్న హరీశ్
- బనకచర్లపై కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్
- ప్రభుత్వం స్పందించకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్న హరీశ్




హైదరాబాద్: బనకచర్ల ప్రాజెక్ట్ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) పేరుతో సీఎం కేవలం కాలయాపన చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ పీపీటీ కేవలం కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల కోసమే ఇచ్చారని, ఇది ఓ నాటకమని మండిపడ్డారు. 2016 నాటి అజెండా మినిట్స్‌పై

# ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

- తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలి
- ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు..
- ప్రణాళిక బద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది.



హైదరాబాద్: తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం హేతుబద్ధమైన నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు, ఇతర వసతులు.. ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళిక మిగతా..2లో

## రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..
## క్షమాపణ చెప్పాల్సిందే..

- రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు.
- రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రచారం చేసే ముందు బిహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి
- లాలూ పార్టీలో పొత్తు లేకుండా బరిలో దిగాలి అని సవాల్
- సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు
- బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

పాట్నా: బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం వేడెక్కింది. బీహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ స్పీడ్ పెంచారు. అధికార నితీష్ కుమార్, కాంగ్రెస్‌ను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు. తాజాగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ప్రశాంత్ కిషోర్ సవాల్ విసిరారు. బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను పీకే ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..







## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తి

## మంజీరాకు ముప్పు.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు




- మంజీరా బ్యారేజీని ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందన్న కేటీఆర్
- మేడిగడ్డపై యాగీ.. మంజీరాపై మౌనమా? అని ప్రశ్న
- కక్ష సాధింపు మాని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

హైదరాబాద్: జూరాల ప్రాజెక్టు ఘటన జరిగి ఒక్కరోజు కూడా గడవకముందే, ఇప్పుడు హైదరాబాద్ జంట నగరాల దాహార్తిని తీర్చే మంజీరా బ్యారేజీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగు, తాగునీటి

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక




- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ

# టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్
- దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య
- ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- హార్స్‌లీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి
- దిండిలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన బాబా రామ్‌దేవ్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.




**చంద్రబాబు పనితీరు అద్భుతం**

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి మిగతా..2లో

## ఊహించని విధంగా గుడివాడలో
# ప్రత్యక్షమైన కొడాలి నాని



చాలా కాలం తర్వాత గుడివాడకు వచ్చిన కొడాలి నాని

దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం గుడివాడ కోర్టుకు వచ్చిన కొడాలి

నాని రాకతో కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు

అమరావతి: వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని గత ఎన్నికల తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం తొలిసారిగా గుడివాడలో ప్రజల మధ్యకు వచ్చారు. ఓ దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన శుక్రవారం గుడివాడ కోర్టుకు హాజరయ్యారు. చాలా కాలంగా రాజకీయాలకు, బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నాని, ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో మిగతా..2లో




## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట

నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం

ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు

జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ

# 'సెక్యులర్', 'సోషలిస్ట్' పదాలపై రగడ..
# ఆర్ఎస్ఎస్‌పై జైరాం రమేశ్ ఫైర్

ఢిల్లీ: భారత రాజ్యాంగంలోని 'లౌకిక వాద' (సెక్యులర్), 'సామ్యవాద' (సోషలిస్ట్) పదాలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబళే చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఆర్ఎస్ఎస్ మొదటి నుంచీ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తోందని, దాని రూపకర్తలపై దాడి చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఎక్స్ వేదికగా జైరాం రమేశ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. "ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని ఎన్నడూ అంగీకరించలేదు. 1949 నవంబర్ 30 నుంచే డాక్టర్ అంబేద్కర్, నెహ్రూ వంటి రాజ్యాంగ నిర్మాతలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది" అని ఆయన ఆరోపించారు. మనుస్మృతి స్ఫూర్తితో రాజ్యాంగం లేదన్నదే ఆర్ఎస్ఎస్ అసంతృప్తికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు పదేపదే కొత్త రాజ్యాంగం కావాలని పిలుపునిచ్చాయని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ ప్రచారంలో ఇదే నినాదాన్ని వినిపించారని, అయితే దేశ ప్రజలు ఆ పిలుపును గట్టిగా తిరస్కరించారని రమేశ్ గుర్తుచేశారు. అయినప్పటికీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చాలని డిమాండ్లు ఆర్ఎస్ఎస్ వర్గాల నుంచి ఇంకా వస్తూనే ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జైరాం రమేశ్ ప్రస్తావించారు. రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను చేర్చిన 42వ సవరణను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తుచేశారు. "ఆర్ఎస్ఎస్ అగ్ర నాయకుడు ఇప్పుడు లేవనెత్తుతున్న అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తే 2024 నవంబర్ 25న ఒక తీర్పు ఇచ్చారు. దయచేసి ఆ తీర్పును చదవమని ఆయనను కోరుతున్నాను" అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. పార్లమెంటుకు రాజ్యాంగాన్ని, దాని పీఠికను సవరించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసిందని జైరాం రమేశ్ తెలిపారు. కేశవానంద భారతి, ఎస్ఆర్ బొమ్మై వంటి చారిత్రక కేసుల్లో లౌకికవాదం అనేది రాజ్యాంగం యొక్క మౌలిక లక్షణమని న్యాయస్థానం పలుమార్లు పునరుద్ఘాటించిందని ఆయన పేర్కొన్నారు.

హోసబళె ఏమన్నారంటే...?

నాటి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో దత్తాత్రేయ హోసబళె మాట్లాడారు. రాజ్యాంగంలో 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను బలవంతంగా చేర్చారని, వాటిపై ఇప్పుడు పునఃసమీక్ష జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన వారు ఇంతవరకు క్షమాపణ చెప్పలేదని కూడా ఆయన విమర్శించారు. హోసబళె వ్యాఖ్యలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలపై ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ మధ్య మరోసారి సైద్ధాంతిక పోరు మొదలైంది.

## చైనాతో సరిహద్దు వివాదానికి ముగింపు..
## నాలుగు సూత్రాలు ప్రతిపాదించిన భారత్

ఢిల్లీ: భారత్–చైనా మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించి, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా నాలుగు సూత్రాలతో కూడిన ఒక ప్రత్యేక ఫార్ములాను భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాకు ప్రతిపాదించారు. చైనాలోని కింగ్‌డావోలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశం సందర్భంగా ఆయన చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సరిహద్దుల్లో శాంతిని పునరుద్ధరించడమే లక్ష్యంగా రాజ్‌నాథ్ ఈ ప్రణాళికను చైనా ముందుంచారు. రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించిన నాలుగు అంశాల ప్రణాళికలో సరిహద్దు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే కీలకమైన అంశాలు ఉన్నాయి. 2024లో బలగాల ఉపసంహరణ కోసం చేసుకున్న ఒప్పందానికి ఇరు దేశాలు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రెండోదిగా, సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలను పూర్తిగా చల్లార్చేందుకు నిరంతర ప్రయత్నాలు కొనసాగించాలని సూచించారు. మూడో అంశంగా, సరిహద్దుల మార్కింగ్, డీలిమిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, వివాదాలకు శాశ్వత ముగింపు పలకాలని ప్రతిపాదించారు. చివరగా, ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకోవడానికి, సంబంధాలను మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న ప్రత్యేక ప్రతినిధుల స్థాయి యంత్రాంగాన్ని ఉపయోగించుకుని కొత్త ప్రక్రియలను రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ కేవలం చైనా సరిహద్దు అంశాలకే పరిమితం కాలేదు. పాకిస్థాన్ ప్రేరేపిత సరిహద్దు ఉగ్రవాదం అంశాన్ని కూడా ఆయన చైనా రక్షణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో భారత్ ఎంతమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా 'ఆపరేషన్ సిందూర్' అనేది ఇప్పుడు భారత్ స్పష్టమైన, సైద్ధాంతిక వైఖరి అని ఆయన నొక్కిచెప్పినట్లు సమాచారం. ఈ చర్చల ద్వారా సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పడంతో పాటు, వ్యూహాత్మక అంశాలపై కూడా భారత్ తన దృఢమైన వైఖరిని చైనాకు స్పష్టం చేసినట్లయింది.

## వస్తున్నాయొస్తున్నాయ్.. జగన్నాథ రథ చక్రాలొస్తున్నాయ్..

ఢిల్లీ: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ అపురూప ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీ క్షేత్రానికి పోటెత్తారు. దీంతో పూరీ వీధులన్నీ జనసంద్రంగా మారాయి. జై జగన్నాథ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్న భక్తులు స్వామి వారి రథాలను లాగేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఏటా ఆషాఢ మాస శుక్లపక్ష విదియ నాడు ఈ యాత్రను నిర్వహిస్తారు. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో భాగంగా, జగన్నాథ స్వామి తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి 12వ శతాబ్దానికి చెందిన ప్రధాన ఆలయం నుంచి గుండిచా ఆలయానికి యాత్రగా వెళ్తారు. పురాణాల ప్రకారం గుండిచా ఆలయాన్ని స్వామి వారి జన్మస్థలంగా భక్తులు విశ్వసిస్తారు. సుమారు 3 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో భక్తులు జగన్నాథుడి రథమైన 'నందిఘోష్', బలభద్రుడి రథం 'తాళధ్వజ', సుభద్ర దేవి రథం 'దర్పదళన్'లను స్వయంగా లాగుతారు. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రథయాత్ర సందర్భంగా పూరీలో ఐదంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. 200 ప్లాటూన్ల పోలీసు బలగాలతో పాటు, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ వంటి కేంద్ర బలగాలకు చెందిన 8 కంపెనీలను మోహరించారు. ఈ ఏడాది యాత్ర కోసం పూరీ నగరం చుట్టూ సుమారు 10,000 మంది ఒడిశా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, హోంగార్డులు విధుల్లో ఉన్నారు. ఈసారి భద్రతలో భాగంగా ఆధునిక సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు. ఉత్తరా స్క్వేర్ నుంచి పూరీ పట్టణం వరకు, అలాగే పూరీ నుంచి కోణార్క్ మార్గంలో దాదాపు 275 ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ట్రాఫిక్, భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు తొలిసారిగా ఒక ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా నెలకొల్పారు.

## మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

హైదరాబాద్: ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో విలేకరులతో మాట్లాడిన ఆమె, మావోయిస్టులు తనపై చేసిన విమర్శలను ఖండించారు. ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడాలని మావోయిస్టులకు పరోక్షంగా హితవు పలికారు. వివాదాస్పదంగా మారిన జీవో నంబర్ 49ను తాను వ్యతిరేకించిన విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. "ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను నేను వ్యతిరేకించాను. ఈ విషయంపై మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించాను. అడవిలో ఆదివాసుల జోలికి వెళ్లవద్దని, వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను, మరో మంత్రి కొండా సురేఖ కలిసి అటవీశాఖ అధికారులకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం" అని ఆమె వివరించారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అధికారులు మాత్రమే నిబంధనలు అతిక్రమిస్తున్నారని, మిగతా వారెవరూ ఆదివాసీలను ఇబ్బంది పెట్టడం లేదని ఆమె తెలిపారు. అంతకుముందు, మావోయిస్టులు మంత్రి సీతక్కకు ఒక లేఖ రాశారు. ఒకప్పుడు ఉద్యమంలో పనిచేసిన సీతక్క, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి ఆదివాసీల హక్కులను గాలికొదిలేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘనకు ఆమెదే పూర్తి బాధ్యత అని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా, కుమురం భీమ్ జిల్లాలో 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం జీవో 49ను తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను రూపొందించారని విమర్శించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారు.

## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల
### మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తి




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోరుకుంటున్న విద్యార్థుల కోసం ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. ఈ సంవత్సరం ప్రవేశ ప్రక్రియను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా, స్లాట్ బుకింగ్ ప్రక్రియ శనివారం (జూన్ 28) ప్రారంభమై జులై 7వ తేదీ వరకు కొనసాగుతుంది. విద్యార్థులు తమకు అనువైన స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత, జులై 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న ఆప్షన్ల ఆధారంగా, జులై 14, 15 తేదీల్లో మాక్ సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 18వ తేదీలోపు మొదటి విడత సీట్లను కేటాయించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేస్తారు. మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత, రెండవ విడత ప్రక్రియను జులై 25 నుంచి ప్రారంభించనున్నారు. రెండవ విడతలో భాగంగా జులై 26న ధృవపత్రాల పరిశీలన ఉంటుంది. అదేవిధంగా, జులై 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, జులై 30వ తేదీలోపు రెండవ విడత సీట్ల కేటాయింపును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు ఈ తేదీలను జాగ్రత్తగా గమనించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ కేసు...
# సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు..
## పోలీసులకు హైకోర్టు ఆదేశం



అమరావతి: పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది. కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# టూరిజం క్యారవాన్‌లను
## జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు

రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..
# క్షమాపణ చెప్పాల్సిందే..

బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను పీకే ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు. బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్ చేస్తున్నాను. రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు. కానీ, ఎలాంటి యాత్రలు చేపట్టడం లేదు. రాహుల్ ఏదైనా ఒక గ్రామంలో ఒక్కరోజు ఉండగలిగితే.. ఆయన వ్యాఖ్యలను నేను అంగీకరిస్తాను. మీరు ఢిల్లీలో కూర్చుని.. బీహారీలను చూసి నవ్వండి. మాకు ఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం ఇక్కడి రండి అని ఘాటు విమర్శలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా పీకే టార్గెట్ చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఆర్ఎస్ఎస్, బీజేపీ, టీడీపీతో సంబంధాలున్నాయి. చివరకు కాంగ్రెస్‌లో చేరి ముఖ్యమంత్రి కాగలిగారు. సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. శ్రమ చేయడం బీహారీల డీఎన్ఏలోనే ఉంది. బీహారీలు శ్రమ చేయడం కోసమే పుట్టారు అంటూ ఆయన మాట్లాడారు. ఆయన ఎందుకు అలా అన్నారు?. బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. బీహారీల ప్రజల పట్ల సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం, అగౌరవం ఉంది. 1989లో అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ బీహార్‌ను అభివృద్ధి కేంద్రంగా మారుస్తానని చెప్పారు. ఆ డబ్బు ఎక్కడికి పోయింది?. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాబట్టి మీరు బీహార్‌కు ఏం చేశారో మాకు చెప్పండి? అని ప్రశ్నించారు. సిక్కులకు జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ క్షమాపణ చెబితే.. రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రచారం చేసే ముందు బీహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి. బీహారీలు శ్రమ కోసమే పుట్టినట్లయితే, మీరు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు? తెలంగాణలో ప్రచారం చేసి అక్కడ మీ ఓట్లు పొందండి. బీహార్‌లో కాంగ్రెస్‌కు ఉనికి లేదు. రాహుల్ గాంధీకి నిజంగా రాజకీయ బలం ఉంటే, ఆయన బీహార్‌లో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలి. లాలూ పార్టీలో పొత్తు లేకుండా బరిలో దిగాలి అని సవాల్ విసిరారు.

## ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై దాడి జరిగిన ఘటనకు సంబంధించి కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన ముందుగా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, గుడివాడలోని కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సూచనల మేరకు, కొడాలి నాని ఈరోజు గుడివాడ కోర్టుకు హాజరై బెయిల్‌కు అవసరమైన పూచీకత్తు పత్రాలను సమర్పించారు. ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే ఆయన అనుచరులు 16 మందికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, పోలీసుల విచారణ సమయంలో కొందరు అనుచరులు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడికి పాల్పడినట్లు అంగీకరించారని సమాచారం. ఎన్నికల ఫలితాల తర్వాత దాదాపు ఏడాది పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొడాలి నాని, ఇప్పుడు కోర్టు వ్యవహారంలో గుడివాడకు రావడంతో స్థానిక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఆయన రాక గురించి తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు కోర్టు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో అక్కడ కొంత సందడి వాతావరణం నెలకొంది.

## విషయం లేనందువల్లే రేవంత్ రెడ్డి
## బూతులు మాట్లాడుతున్నారు: హరీశ్ రావు

2016 నాటి అజెండా మినిట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆనాటి సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ కేవలం ఇరు రాష్ట్రాలు కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే అన్నారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ ప్రతిపాదననూ ఒప్పుకునేది లేదని కేసీఆర్ ఆనాడే స్పష్టం చేశారని వివరించారు. ఈ నేపథ్యంలో, బనకచర్ల విషయంపై జరగబోయే కేంద్ర జలశక్తి సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తన వాదనలను బలంగా వినిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం లేనందువల్లే సీఎం రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. "బేసిన్‌కు, బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసిందని అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు కాలేదని, టెండర్లు కూడా పిలవలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదంలో బీజేపీ తీరును కూడా హరీశ్ తప్పుబట్టారు. "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా" బీజేపీ నేతల వైఖరి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ జోక్యం చేసుకుని బనకచర్ల ప్రాజెక్టును ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే, బనకచర్ల ప్రాజెక్టు వల్ల నష్టపోయే రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## మంజీరాకు ముప్పు..
## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, ఆఫ్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు. ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.

## ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులపై
## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!



ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు.. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో .. ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## చంద్రబాబు... తెలుగు ప్రజలకు
## దేవుడు పంపిన వరం... బాబా రామ్ దేవ్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

చంద్రబాబు పనితీరు అద్భుతం

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

### రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నూతన షాపుల కుల్చివేతల భాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో ప్రజా పాలన అంటూ విధ్వంస పాలన చేస్తున్నారనీ. సుందరీకరణ అభివృద్ధి పేరిట చిరు వ్యాపారులు దుకాణాలు తొలగిస్తు వారి జీవనోపాధి లేకుండా చేస్తూ పెదవారి జీవితాలను కాంగ్రెస్ పాలకులు రోడ్డున పడవేస్తున్నరని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని చౌరస్తా సమీపంలో రోడ్డు వెడల్పు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో షాపులను కోల్పోయిన వారికి ప్రత్యాహ్నాయంగా కల్పించిన స్థలంలో ఆ షాపుల యజమానులు వేసుకున్న షెడ్లను సోమవారం మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



రేగొండ, మండలం రిపోర్టర్ - మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో, ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సాయిలు తాడిచెట్లు ఎక్కి కళ్ళు గీసి జీవనోపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం తాడిచెట్టి ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారీ కిందపడ్డాడు. ఈ సంఘటనలో సాయిలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వైద్య చికిత్సల కోసం 108లో పరకాల సివిల్ ఆస్పత్రికి అక్కడి నుండి హనుమకొండలోని ఎంజీఎం తరలించినట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టౌన్ అధ్యక్షుడు



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాదూరి ముక్తేశ్వర్ తండ్రి మాదూరి వీరభద్రయ్య అకాల మరణం చెందాగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రేగొండ బి ఆర్ ఎస్ పార్టి టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి వారివెంట రేగొండ మండల పాక్స్ వైస్ చైర్మెన్ సామల పాపిరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోగుల చంద్రకర్ రెడ్డి తాదూరి, నరేష్ తదితరులు ఉన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థలో స్థానిక కాంట్రాక్టర్లకు పనులు కేటాయించాలి

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్




గోదావరిఖని టౌన్, రిపోర్టర్ - సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం నగరపాలక సంస్థం గతం నుండి రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందంటే ప్రజల సహకారంతో, ప్రభుత్వాలు మరియు ప్రజా ప్రతినిధులు ద్వారా ముఖ్యంగా అభివృద్ధి పనులు చేసే కాంట్రాక్టర్ల ద్వారా మన ప్రాంతం ఎంతో కొంత అభివృద్ధి చెందుతుందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. రామగుండం నగర పాలక సంస్థలో పని చేసే కొంత మంది అవినీతి అధికారులు ఎక్కువ కమిషన్ల కొరకు ఆశ పడి కార్పొరేషన్ కార్యాలయం నందు నిర్వహించవల్సిన టెండర్ ను ఒకరిద్దరు అధికారులు ఎక్కువ కమీషన్లకు కక్కుర్తి పడి



అధికారులు కొందరు బయటనుండి వచ్చే కాంట్రా క్టర్స్ ను ప్రోత్సహించి ఇక్కడి కాంట్రాక్టర్స్ కు టెండర్స్ రాకుండా వారి పొట్ట కొట్టడం ఎంత వరకు సమంజసం అని వారు అగ్రహం వ్యక్తం చేసారు. ఏండ్ల నుండి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంనే నమ్ముకొని పనిచేస్తున్న స్థానిక కాంట్రాక్టర్లను కాదని నేడు అధికారులు వలసవదులను తీసుకచ్చి ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి అనుకులంగా టెండర్స్ పెట్టడం, వారికి నామినేషన్ పై చెట్లు కట్ చెయుట, బ్లిచింగ్ పౌడర్ సప్లై చేయంట మరియు ట్రీ గార్డ్స్ టెండర్ తేచ్చుటకు 3 నెలలకు టెండర్స్ పిలిచి వాటని పాతదానికి ఒక నెల పిలవడం జరిగిందని, ట్రీ గార్డ్స్ మూడు నెలలకు తీస్తే ట్రీ గార్డ్స్ పాత కాంట్రక్టర్ ఒక నెలలో ఎలా వాటిని పిక్స్ చేస్తారన్నారు, తేచ్చెవారికి మూడు నెలలు టైం ఉంది అంటారు, అవి రాకుండానే ఓ కాంట్రాక్టర్ 1 నెలలో ఎలా పని చెస్తారన్నారు, కావున కొంతమంది అవినీతి అధికారులు తమ స్వలాభం కొరకు చూసుకొని సరిగా పని చేయని బైటి కాంట్రాక్టర్లను ప్రోత్సహించడం మానుకోవాలని స్థానిక కాంట్రాక్టర్లకె పనులు కేటాయించాలని అధికారులను డిమాండ్ దినేష్ చేశారు.దీనిపై జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## టీచర్స్ కాలనీలోని చిల్డ్రన్ పార్క్ ను పరిశుభ్రం, నిలువ ఉన్న నీటిని వడబోయాలని అవగాహన కార్యక్రమం

### రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆధ్వర్యంలో




రామగుండం మండలం, రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్):వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం టీచర్స్ కాలనీ లోని చిల్డ్రన్స్ పార్క్ ను పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు. డ్రై డే ఫ్రై డే పురస్కరించుకొని ఇళ్ళల్లో చాలా కాలంగా నిలువ ఉన్ననీటిని పడబోయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల లార్వా పెరిగే



అవకాశం ఉన్న పాత టైర్లు , కొబ్బరి చిప్పలు , సీసాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. యైటి%శీ%క్లైన్ కాలనీ లో మరుగు దొడ్డిని శుభ్రం చేశారు. స్వశక్తి మహిళల సహాకారంతో పరిసరాల పరిశుభ్రత పై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రతిజ్ఞ చేయించారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డి ఇ షాభాజ్ , ఎ ఇ తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , కిరణ్, మెప్మా సి ఓ శ్వేత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ , వార్డు అధికారులు ,ఆర్ పి లు , మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులు బుడ్డ బాలయ్య ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పాల్గొని శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేని ప్రభుత్వమని మళ్లీ ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదవారికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి బుర్ర శ్రీశైలం దామర అంజయ్య బత్తిని వెంకటేష్ రెబాస్ నరేష్ కేదరి నరేష్ కసిర బోయిన మహేష్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బుడ్డ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అక్షరభ్యాసం





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిపోర్టర్ - జి నరహరి (శుభోదయం న్యూస్): లాలాపేట పరిధిలోని ఆర్య నగర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరభ్యాసం చేయించిన అంగన్వాడీ టీచర్ బాలమణి. అంగన్వాడిలో చదువుకుంటున్న విద్యార్థులకు పురోహితుని చేత అంగన్వాడి పిల్లలతో వారి తల్లుల వద్ద కూర్చోబెట్టి ఓం అని రాయించి అక్షరాభ్యాసం చేయించిన అంగన్వాడీ టీచర్ ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వద్దు... భవితే ముద్దు: శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్




శంకర్‌పల్లి ప్రతినిధి, శుభోదయం న్యూస్: మత్తు వద్దు... భవితే ముద్దు అని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మునిసిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాంటీ డ్రగ్స్ పై నిర్వహించిన పోటీలలో 400 మంది విద్యార్థులు పాల్గొనగా.. విజేతలకు సీఐ బహుమతులు అందజేశారు. సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. అందులో భాగంగానే కళాశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ పావని, జోష్ణశ్రీ, ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బుర్ర శ్రీశైలంకు 60,000/అరవై వేలరూపాయలు చెక్కును డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి దామెర అంజయ్య బత్తిని వెంకటేష్ రెబాస్ నరేష్ క్యాదరి నరేష్ కసిర బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో అంగరంగ వైభవంగా పూరి జగన్నాథుడి రథయాత్ర రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



బొల్లారం, (శుభోదయం న్యూస్): పూరి జగన్నాథుడి విశ్వ ప్రసిద్ధ రథయాత్ర పురస్కరించుకుని బొల్లారం మున్సిపల్ పరిధిలో జగన్నాథుని ఆలయంలో నిర్వహించిన రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేలాది భక్తుల జయ జయధ్వనుల మధ్య రథయాత్ర



ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరుందిన బొల్లారం మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలిపారు. పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల పండుగలను సమ ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటి 71 లక్షల రూపాయలతో స్మశాన వాటిక నిర్మాణం

### 20 లక్షల రూపాయల సొంత నిధులు అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ ప్రజల కోసం బండలగూడలో మూడు ఎకరాల విస్తీర్ణంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల కమ్యూనిటీల కోసం ఒక కోటి 71 లక్షల రూపాయల అంచనా వ్యయంతో స్మశాన వాటికలు నిర్మించడం జరిగిందని అతి త్వరలో వీటిని అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి స్మశాన వాటిక పనులను పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలగూడ ప్రజలకు స్మశాన వాటిక కోసం తరచూ ఇబ్బందులు ఏర్పడుతుండడంతో శాశ్వత ప్రాతిపదికన మూడు ఎకరాలను కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన నిధులతో పాటు 20 లక్షల రూపాయల సొంత నిధులు స్మశాన వాటిక అభివృద్ధి కోసం వెచ్చించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి మతానికి ఎకరా చొప్పున స్థలం కేటాయించి అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. బండల గూడ పరిధిలో అత్యధికంగా వివిధ రాష్ట్రాలకు చెందిన. పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని వారి కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అంత్యక్రియలు నిర్వహించుకునేలా వీటిని నిర్మించినట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఈఈ సురేష్ కుమార్, డిఈ నరేందర్, ఏ ఈ శివ కుమార్, కాంట్రాక్టర్ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన.... బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్




పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ జగన్నాథ స్వామి దేవాలయంలో జగన్నాథ రథయాత్ర ఉత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ స్వామి వారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్నాథ రథయాత్ర భారతీయ సాంస్కృతిక విలువలు మరియు భక్తి



సంప్రదాయాలకు ప్రతీక ఇది సమానత్వం, సామరస్యానికి నిలువెత్తు ఉదాహరణ అన్ని వర్గాల ప్రజలు సమష్టిగా పాల్గొనడం ఈ ఉత్సవానికి ప్రత్యేకత ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతకు, సాన్నిహిత్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. తమ్ముడు మనీ ముదిరాజ్ నూతనంగా ఉన్నటువంటి స్కార్పియో వాహనాన్ని ప్రారంభించిన పృథ్వీరాజ్, అలాగే తమ్ముడు మహేష్ కూతురు మొదటి పుట్టినరోజు సందర్భంగా పటాన్చెరు ఎల్లమ్మ గుడి ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో జగన్నాథుడి దేవాలయాన్ని దర్శించుకున్న జిఎంఆర్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పూరి జగన్నాథుడి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు



శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కోసం లక్ష రూపాయల విరాళం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారంలో హరీష్ రావు రైతు మహాధర్నాతో రైతు భరోసా వేసిన ప్రభుత్వంధన్యవాదాలు తెలియజేసిన జిన్నారం మండలం రైతులు, నియోజకవర్గ బి ఆర్ స్ పార్టీ నాయకులు



జిన్నారం, (శుభోదయం న్యూస్): గురువారం నాడు హరీష్ రావును కలసిన జిన్నారం మండలం రైతులు మరియు పటాన్చెరు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుంటే ఔటర్ రింగ్ రోడ్డును దిగ్బంధిస్తామని శనివారం జిన్నారం రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చి రైతుల ఖాతాలో రైతుభరోసా నిధులు విడుదల చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి ఆధర్ష్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి, బల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, సోమిరెడ్డి, రాములు యాదవ్, ఆంజనేయ యాదవ్,మాణిక్ యాదవ్, రాజేష్, ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ చారి, శివ రాజ్, ఆంజనేయులు, జనార్ధన్, నరేందర్,సురేందర్ గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, కదీర్,నవీన్, రవీందర్, రామకృష్ణ,శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు, సతీష్,కృష్ణ గౌడ్, పమేష్ రెడ్డి, శాంత వర్మ రెడ్డి, అది నర్సింలు, నిఖిల్, రావుల ఆంజనేయులు,బ్రాహ్మందర్ గౌడ్, అనిల్, నర్సింగ్ రావు, అశోక్,మహేందర్, వేణు, గణేష్, కుమార్, గణేష్, యాదయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న బుడగ జంగాల కాలనీలో కడమంచి రేణుక రవి ఇంటి నిర్మాణానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేసి ఇందిరమ్మ కలను సాకారం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ చింతల బాబు, పోలేపాక రాజు, చంద్రగిరి రాము తోపాటు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ ఫ్రమ్ హెూమ్ లో మెరుగైన జీవిత-పని సమతుల్యతకే ప్రాధాన్యత లింక్డ్ఇన్ పోల్‌లో వెల్లడి





హైదరాబాద్, శుభోదయం న్యూస్: వర్క్ ఫ్రమ్ హెూమ్/రిమోట్ వర్క్ వల్ల కలిగే ప్రయోజనాలపై నిర్వహించిన లింక్డ్ఇన్ ఓటింగ్‌లో అత్యధిక మంది పాల్గొనువారు "జీవిత-పని సమతుల్యత మెరుగవుతుందనే కారణాన్ని ఎక్కువ మంది పేర్కొన్నారు. 56% మంది జీవిత-పని సమతుల్యత మెరుగవడమే ముఖ్య ప్రయోజనమని చెప్పారు. 22% మంది సౌలభ్యంని ప్రాధాన్యతగా పేర్కొన్నారు. 19% మంది ఉత్పాదకత పెరగడం వల్ల రిమోట్ వర్క్‌కు మద్దతు ఇచ్చారు. కేవలం 4% మాత్రమే ప్రయాణం అవసరం లేకపోవడంను ప్రాముఖ్యతగా పేర్కొన్నారు. ఈ పోల్‌కి విద్యార్థులు, ఐటీ రంగ నిపుణులు, అధ్యాపకులు మరియు పలు రంగాల్లోని వృత్తి నిపుణుల నుండి స్పందనలు వచ్చాయి, ముఖ్యంగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. "ఇప్పుడు రిమోట్ వర్క్ అనేది కేవలం ప్రయాణ ఖర్చులు తగ్గించడం మాత్రమే కాదు, అది మన పని తీరు, మానసిక శాంతి, జీవన నాణ్యతను ప్రభావితం చేస్తోంది," అని అన్నారు. "ఇది మన భవిష్యత్ కార్యస్థలాలకు సిద్ధం చేయడంలో మనందిరికి మార్గదర్శకంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు ఈ డేటాను సంస్థలు, విద్యా నియంత్రణ బోర్డులు కూడా పరిగణనలోకి తీసుకుంటే, అది ఉద్యోగాల రూపకల్పన, విద్యా విధానాల అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ నివేదిక ద్వారా విద్యా సంస్థలు కూడా బోధన, ప్రాజెక్టుల నిర్వహణ, వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు వంటి అంశాల్లో హైబ్రిడ్ మరియు రిమోట్ మోడల్స్ పై దృష్టి పెట్టవచ్చని సూచిస్తోంది. విద్యాసంస్థలు ఇదే దిశగా ముందుకెళ్తూ విద్యార్థుల అభివృద్ధికి సాంకేతిక మార్గాలను అన్వేషించవచ్చు. "ఇప్పటి రిమోట్ వర్క్ వాతావరణం ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, మరియు పని తీరుపై ప్రభావం చూపుతోంది. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఎక్కడి నుంచైనా పనిచేసే స్వేచ్ఛను అందించడం వల్ల, వారి జీవిత నాణ్యత మెరుగవుతోంది," అని పోల్ నిర్వాహకులు తెలిపారు.(నిర్వాహకులు : డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, సిబిఐటి - హైదరాబాద్.)

## మల్లా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ అభివృద్ధిపై అంతర్జాతీయ సదస్సు




హైదరాబాద్, శుభోదయం న్యూస్: మల్లా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, మైసమ్మగూడ, కొంపల్లిలో జూన్ 27 మరియు 28 తేదీల్లో ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ అభివృద్ధిపై 7వ అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభించబడింది. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని తమ తాజా పరిశోధనలు, ఆవిష్కరణలు, అభివృద్ధులను పంచుకున్నారు. ఈ సదస్సు ఓఎస్ఐఈటి తో భాగస్వామ్యంలో, మరియు ఉజ్బెకిస్తాన్‌లోని సమార్కండ్ స్టేట్ యూనివర్సిటీ మరియు మలేషియాలోని మణిపాల్ యూనివర్సిటీలతో కలసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన ముఖ్యమైన వక్తలు: డా. రెమ్యా వల్లతోల్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రోబయాలజీ, మణిపాల్ యూనివర్సిటీ కాలేజ్, మలేషియా డా. రచనా, ప్రొఫెసర్, బయోటెక్నాలజీ విభాగం, జయ్‌పీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండియా డా. ఆర్. దీప్త, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, కట్టంకులతూర్ క్యాంపస్, చెన్నై మిస్టర్ ప్రభాకర్, ఓఎస్ఐఈటి ప్రతినిధి ఈ సెషన్లలో బయోటెక్నాలజీ, డేటా సైన్స్, సస్టైనబుల్ ఇంజినీరింగ్, మానవ కేంద్రీకృత ఆవిష్కరణలు, మరియు ఇంజినీరింగ్ విద్యలో కొత్త ఆవిష్కరణలు గురుంచి చర్చించారు. విద్యార్థులు మరియు యువ పరిశోధకులకు తమ పరిశోధనలు సమర్పించుకునే అవకాశాన్ని ఈ సదస్సు అందించిందిని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సును డా. ఎం. అశోక్, ప్రిన్సిపాల్, ఎమ్ ఆర్ సి ఈ నిర్వహించారు. ఆయన తన ప్రారంభ ఉపన్యాసంలో అంతర్జాతీయ సన్నిహిత సహకారం మరియు అంతరశాఖల పరిశోధన ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా, చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్ కు చెందిన అధ్యాపకుడు డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్ గారికి కంప్యూటర్ అప్లికేషన్స్ రంగాలలో చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా ఉత్తమ పరిశోధక అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ సదస్సులోని టెక్నికల్ సెషన్లకు చైర్మన్లుగా డా. ఆర్. దీప్త, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐటీ విభాగం, ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ, రామాపురం క్యాంపస్, చెన్నై, డా. డి.ఆర్. శశి రేఖా, అసిస్టెంట్ ప్రొఫెసర్, గణిత విభాగం, దయానంద సాగర్ ఇంజినీరింగ్ కాలేజ్, బెంగళూరు మరియు డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్, హైదరాబాద్ వ్యవహరించిన వారు: సదస్సు ముగింపు కార్యక్రమంలో అన్ని విభాగాల పాత్రధారులను సత్కరించారు. ఈ సదస్సు మల్లా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల యొక్క గ్లోబల్ రెసెర్చ్ ముందడుగు మరియు విద్యా విశిష్టతను చాటింది.

## ఎలక్ట్రికల్ సేఫ్టీ వీక్ 2025 సందర్భంగా సిబిఐటిలో స్మార్ట్ ఎనర్జీ సొల్యూషన్లు మరియు ఐఓటి ల ఆవిష్కరణల ప్రదర్శన




హైదరాబాద్, శుభోదయం న్యూస్: చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం, ఎలక్ట్రికల్ సేఫ్టీ వీక్ 2025 కార్యక్రమంలో భాగంగా "స్మార్ట్ ఎనర్జీ సేవ్ నేషన్ " అనే థీమ్‌తో ప్రత్యేక నిపుణుల సెషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం ఆధునిక స్మార్ట్ టెక్నాలజీల ద్వారా ఎనర్జీ వ్యవస్థల ఆధునీకరణతోపాటు, విద్యుత్ భద్రత మరియు నియంత్రణల పాటనపై దృష్టి పెట్టింది. కార్యక్రమానికి భారత్ స్మార్ట్ సర్వీసెస్ సి ఈ ఓ శ్రీ సికిందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని రంగాల్లో స్మార్ట్, కనెక్టెడ్ ఎనర్జీ పరిష్కారాల అవసరం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఆయన పరిచయం చేసిన స్మార్ట్ ప్లగ్ అనే చిన్నదైన కానీ సమర్థవంతమైన ఐ ఓ టి ఆధారిత పరికరం, వినియోగదారులకు గృహ మరియు వాణిజ్య స్థాయిలో విద్యుత్ వినియోగాన్ని రిమోట్‌గా పర్యవేక్షించి నియంత్రించే అవకాశం ఇస్తుంది. ఇది విద్యుత్ దుర్వినియోగాన్ని నిరోధించడంలో, భద్రతను మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషిస్తుంది. బ్రేన్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీకి చెందిన శ్రీ విపిన్ చవన్ (సొల్యూషన్ లీడర్) మరియు భారత్ స్మార్ట్ సర్వీసెస్‌కు చెందిన శ్రీ సంతోష్ స్వరూప్ గోకవరపు (ఆర్ అండ్ డి ఇంజినీర్) కూడా ప్రసంగించారు. వారు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మరియు (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) ఆధారంగా విద్యుత్ వ్యవస్థల ఆప్టిమైజేషన్, ఉపకరణాల వైఫల్యాలను ముందుగా గుర్తించటం మరియు ఎనర్జీ నష్టాలను తగ్గించటం వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానంగా పరిచయం చేసిన ఆవిష్కరణలలో: స్మార్ట్ ఎనర్జీ ప్లాట్‌ఫాం ఇది ఏఐ అల్గోరిథమ్స్ మరియు %×శీ% సెన్సార్ల సహాయంతో రియల్‌టైమ్‌లో విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించి, అనామలీలను గుర్తించి, ముందస్తు హెచ్చరికలను అందించగల ప్లాట్‌ఫాం. "ప్లగ్‌ప్రూవ్ " ఎనర్జీ ఇంటెలిజెన్స్ సిస్టమ్ సంస్థలు తక్షణమే విద్యుత్ సామర్థ్యంలో లోపాలను తెలుసుకునేందుకు ఉపయోగపడే, వేగంగా అమలు చేయదగిన, నాన్-ఇంట్రూసివ్ సిస్టమ్. బిజ్లీ ఆడిటర్ ఇది లోడ్ ఆధారిత వినియోగాన్ని విశ్లేషించగలదు, పాతబడిన లేదా బలహీనమైన పరికరాలను గుర్తించగలదు, తద్వారా ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలను నివారించడంలో మరియు పరిశ్రమలకు జరిగే జరిమానాలను తగ్గించడంలో తోడ్పడుతుంది. ఈ సాంకేతిక పరిష్కారాలు అన్నీ సి ఈ ఎ 2023 సేఫ్టీ రెగ్యులేషన్లతో అనుగుణంగా రూపుదిద్దుకున్నాయి, ముఖ్యంగా సౌర విద్యుత్ వ్యవస్థలు మరియు ఇవి ఛార్జింగ్ సిస్టమ్‌లు వంటి రంగాల్లో ముందస్తు నిర్వహణ మరియు వ్యవస్థ భద్రతకు మద్దతుగా ఉంటాయి. సెషన్ ముగింపులో "విద్యుత్ భద్రత అనేది కేవలం నియమాల సంగ్రహం మాత్రమే కాదు ు ఇది స్మార్ట్ టెక్నాలజీతో నడిచే చైతన్య సాంస్కృతిక వ్యవస్థ." అని వక్తలు చెప్పారు. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు నిపుణులను డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వైపు ప్రేరేపించడంతో పాటు, కళాశాల యొక్క భద్రత, ఆవిష్కరణ మరియు సుస్థిర ఇంజినీరింగ్ పట్ల ఉన్న నిబద్ధతను బలంగా ప్రతిబింబించింది.

## అక్రమ కట్టడాలను తొలగించిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు..



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేల్ మండలం బయనపల్లి చెరువు తోట్టి భూమిలో ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు. వైసిపి నాయకుడు శ్రీకాంత్ రెడ్డి నిర్మించిన గెస్ట్ హౌస్ ను కూల్చివేసిన అధికారులు. అడ్డుకున్న వారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన పోలీసులు. ఇది గ్రామానికి ఇబ్బంది కలిగించే సమస్య కాదన్న పోలీసులు. చెరువు భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చూస్తూ ఊరుకునేది లేదు అధికారులు. ఆక్రమణల తొలగింపులకు సహకరించకపోతే కేసులు తప్పవన్న పోలీసులు. బయనపల్లె చెరువులో మరిన్ని ఆక్రమణలు. త్వరలోనే వాటిని కూడా తొలగిస్తామన్న రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఇంటిని కూల్చిన ఘటనపై ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తీవ్ర స్పందన...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేలు మండలానికి చెందిన బయనపల్లె గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఇంటిని అధికారులు కూల్చివేయడం పై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, సంఘటన జరిగిన గ్రామానికి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఈ కష్ట సమయంలో పార్టీ వారి వెనక ఉంది అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా ఇంటిని కూల్చడం అనేది అరాచక చర్య. రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది" అని విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై రాజకీయ కక్షతో ఈ చర్యలు జరుగుతున్నాయని ఆరోపించిన గోవిందరెడ్డి గారు, "ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న వారు రాబోయే రోజుల్లో తప్పకుండా పశ్చాత్తాపం పడతారు" అన్నారు. ప్రజల సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రాజకీయ ప్రతీకారాలు సమాజానికి హానికరమని హెచ్చరించారు.

## నడిరోడ్డుపై ఆటోలు నిలిపితే చర్యలు తప్పవు - సీఐ రాజగోపాల్



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): శుక్రవారం సాయంత్రం బద్వేల్ మున్సిపాలిటీ పరిధి పలు ప్రధాన రహదారులు అర్బన్ సీఐ రాజగోపాల్ తమ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు, నడిరోడ్డుపై నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడిన వాహనదారులకు జరిమానా విధించారు, వాహనదారులు పోలీస్ నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు, వాహనాలకు సంబంధించిన రికార్డును ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని వాహందారులకు తెలిపారు, ఈ వాహనాల తనిఖీలు పోలీస్ సిబ్బంది చెన్నారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య డ్రైవర్ సుధాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గీతాలవారిపల్లి గ్రామానికి చెందిన యువకుడు గల్లంతు



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం గీతాలవారిపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (వయసు: సుమారు 26 సంవత్సరాలు), తండ్రి పేరు వెంకటరమణ, జూన్ 26 తేదీన గల్లంతైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. తనకల్లు ఎస్సై గోపినాథ్ తెలిపిన వివరాలు మేరకు ప్రవీణ్ కుమార్ కొక్కంటి గ్రామానికి చెందిన ముక్కే సాబ్ అనే వ్యక్తిని వద్ద రూ. 20,000 అధిక వడ్డీకి అప్పుగా తీసుకున్నాడు. నిన్నటి రోజు డబ్బు ఇవ్వాలని అడిగినప్పుడు ప్రవీణ్ తన వద్ద డబ్బులేదని చెప్పడంతో, ముక్కే సాబ్ అతని బండిని బలవంతంగా తీసుకెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ సంఘటనతో మనస్థాపానికి గురైన ప్రవీణ్ కుమార్ ఇంటికి తిరిగి రాకుండా ఎక్కడో వెళ్లిపోయినాడు. ఈ నేపథ్యంలో వెంకటరమణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పోలీసులు గల్లంతైన ప్రవీణ్ కుమార్ ఆచూకీ కోసం చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతోంది. ప్రవీణ్ కుమార్ ఆచూకీ గురించి ఎవరికైనా సమాచారం ఉంటే, దయచేసి సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా తనకల్లు ఎస్సై నెంబరును సంప్రదించగలరు.

## కోనేరు పనులను ప్రారంభించిన ఎరిక్షన్ బాబు హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలో అధ్వానంగా ఉన్న పురాతన కోనేరుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గత 30 సంవత్సరాలుగా ఈ కోనేరును ఎవరు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలోనే ఈ కోనేరు యర్రగొండపాలెం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు. దీంతో



పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆలయాల కమిటీ సభ్యులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దోర్నాల గ్రామ చావడి నందు ఇటీవల ప్రమోషన్ మరియు బదిలీపై ఉన్నటువంటి ఉపాధ్యాయులను ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పివి రమణమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పివి రమణమ్మ మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక మార్పు వస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. పాఠశాల నుండి ప్రమోషన్ మీద వెళ్ళుతున్నటువంటి విద్యార్థి విద్యార్థులను ఎంతో ఓపికతో తీర్చి దిద్దినటువంటి శ్రీ తత్తూరి రత్న ప్రసాద్ ను శాలువలతో ఘనంగా సన్మానించారు. బదిలీపై వచ్చినటువంటి పివి రవణమ్మ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ ను పాఠశాల సిబ్బంది కోటపాటి శ్రీనివాసులు బాలకృష్ణలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాఠశాల చైర్మన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ ప్రకాశం జిల్లా కార్యదర్శిగా ముత్తులూరి శివశంకరాచారి



దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): దోర్నాల మండలం ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణుల కార్య దర్శిగా ముత్తులూరి శివ శంకరాచారిని నియమించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ కమిటీ కార్యవర్గం నియామకం చేసింది సీతారామాంజనేయులు ప్రకాశం జిల్లా కమిటీ కార్యవర్గం నియామకం చేసింది. ఈ సందర్భంగా కార్యదర్శిగా ఎన్నికైన ముత్తులూరి శివశంకరాచారి మాట్లాడుతూ నన్ను కార్యదర్శిగా నియామకం చేసిన ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం (ఒంగోలు) అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదుమూడి రవి ప్రసాద్ దొడ్డోజు విశ్వనాథ చారి కోశాధికారి రాచర్ల శేఖర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో నందు నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ.. 1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కొట్టాల శివ నాగిరెడ్డి , ప్రేమ్ నాథ్ రెడ్డి , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఆర్.ఎస్.పి.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నూనెపల్లె ఆర్ఎస్ పి కార్యాలయం నందు ముఖ్యుల సమావేశం నిర్వహించిన నంద్యాల జిల్లా కన్వీనర్ అప్ప పోగు సుబ్బరాయుడు, కో కన్వీనర్ సుబ్బయ్య. ఈ సందర్భంగా ఆర్.ఎస్.పి నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని రాజకీయ శిక్షణ తరగతులు 2025 జూలై 19 20 21 న తేదీలలో మన నంద్యాల పట్టణంలో మూడు రోజుల పాటు రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆర్ఎస్ పి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకత్వం రాజకీయ సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు, నాయకులు హాజరవుతున్నారు అని తెలిపారు. ముఖ్యంగా పై నాయకులు మాట్లాడుతూ లేబర్ కోర్స్ రద్దుకై ఉద్యమిస్తాము అని,సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని, జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె జరపాలని అన్ని డేట్ యూనియన్ అన్ని స్వతంత్ర సంఘాలు ఐక్య ఉద్యమానికి ఉద్యమానికి పిలుపు నివ్వడం కేంద్ర ప్రభుత్వం విధానాల వలన ప్రైవేటీకరణ కాంట్రాక్ట్ కర్మ అతి తక్కువ వేతనాలతో పనిచేయటం పనికి భద్రత లేకపోవడం ఇలాంటి ఎన్నో సమస్యల పైన కార్మిక వర్గ ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. యు టి యు సి స్వతంత్ర సంఘాలతో కలిపి జులై 9న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాజు,మధ్యాహ్నం భోజనం పథకం నంద్యాల జిల్లా నాయకురాలు భాగ్యమ్మ, గోస్పాడు మండల కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి,కోవెలకుంట్ల డివిజన్ కన్వీనర్ అబ్రహం ఇతరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్లో వర్గీకరణ అమలు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు : మంద వేణు మాదిగ




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఎస్సీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు రూల్ ఆఫ్ ప్రొసీజర్ విడుదల చేస్తూ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ లో సెక్షన్ 8 కు సవరణ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి బాధ్యులు మంద వేణు మాదిగ. అన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జండా దిమ్మల నిర్మించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పర్యటనలో భాగంగా ముస్తాబాద్ గ్రామంలో ఎంఆర్పిఎస్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ప్రమోషన్లలో కూడా అమలు చేయటానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు దువ్వూరు కోటేశ్వరరావు మాదిగ ఉపాధ్యక్షులు నందేటి రాజేష్ మాదిగ చోడవరపు వెంకటేశ్వరరావు మాదిగ నందేటి బాబురావు మాదిగ కాంతారావు మాదిగ వారు పాల్గొన్నారు.

## బోనాల మహోత్సవ పూజా కార్యక్రమాలు



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని భవానీ నగర్లో వెలసి వున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఈరోజు నుంచి ప్రారంభమైన ఆషాడమాష బోనాల మహొత్సవ పూజా కార్యక్రమాలు.

## సైదాపురంలో పలు ప్రాంతాలలో అకస్మాత్తుగా తనిఖీలు చేసిన ఆర్డీవో ఎన్ ఎస్ అనూష



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండలంలోని పలు ప్రాంతాలలో లీజులు ముగిసిన మైన్ లలో అక్రమ మైనింగ్ జరిగిందని,గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేవని వచ్చిన పిర్యాదుమేరకు సర్వే చేపట్టిన నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోషిని అనూష నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో లీజులు ముగిసిన,గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేవని జయలక్ష్మి, సిద్ధి వినాయక, శోభారాణి, శ్రీనివాస పద్మావతి, కనకదుర్గ, మైన్సులో అక్రమ మైనింగ్ చేస్తున్నారంటూ వైసిపి మాజీ జెడ్పిటిసి పొట్టేళ్ల శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ మైన్ లలో సర్వే చేసేందుకు నెల్లూరు ఆర్డీవో ఎన్ ఎస్ అనూష, జిల్లా మైనింగ్ అధికారులు, సైదాపురం ఎమ్మార్వో సుభద్ర పొల్యూషన్ అధికారులు శుక్రవారం ఉదయం నుంచి సర్వే తనిఖీలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకే ప్రెస్ మీట్ పెట్టి వివరాలు తెలుపుతాను అని చెప్పిన ఆర్డీవో నాగ సంతోషిని అనూష గుట్టు చప్పుడు లేకుండా వెళ్ళిపోవడం గమనార్హం.

# ఉంగుటూరు విజయవాడ రూరల్ మండలాల్లో మినీ పారిశ్రామిక వాడల ఏర్పాటుకు యోచన : యార్లగడ్డ











గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లోనూ మినీ పారిశ్రామికవాడల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని గాంధీ, బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావుల కాంస్య విగ్రహాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణారావు, డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్ రావులతో కలిసి శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉంగుటూరు విజయవాడ రూరల్ మండలంలో పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించి వాటి వివరాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి అయనతో చర్చించి ఈరెండు మండలాల్లోను మినీ పారిశ్రామికవాడలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు వస్తున్న డిమాండ్ కు అనుగుణంగా మల్లవల్లి పారిశ్రామికవాడ విస్తరణ కోసం పక్కనే ఉన్న 470 ఎకరాల అసైండ్ భూములను సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వీరపనేనిగూడెంలో పరిశ్రమల ఏర్పాటుకు మరో 49 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో ప్రధాన కోడలిగా ఉన్న గాంధీ బొమ్మ సెంటర్ ను అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరించి డివైడర్ పై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, మూడు బొమ్మల సెంటర్లో రహదారికి అడ్డుగా ఉన్న మాజీ ప్రధాన మంత్రుల విగ్రహాలను పక్కకు జరిపి ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కనే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే చెప్పామని దీనిపై గ్రామపంచాయతీ తీర్మానం కూడా చేశామన్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహం ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరిందని దాన్ని మార్చి సొంత నిధులతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు తాను సిద్ధపడగా ఆర్యవైశ్య సంఘం నాయకులు విగ్రహం ఏర్పాటులో తాము పాలు పంచుకుంటామని ముందుకు వచ్చి నాలుగు లక్షలు ఇచ్చారని యార్లగడ్డ వివరించారు. 2002లో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఇక్కడ ఎన్టి రామారావు విగ్రహం ఏర్పాటు చేశారని ఆ విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు మళ్ళీ ఎన్టీఆర్ కళాపరిషత్ సభ్యులు నాదెండ్ల మురళి ముందుకు రావడం అభినందనీయమన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన గాంధీ మహాత్ముడు, తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన మహానుభావుడు ఎన్టీ రామారావు విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసే అవకాశం తనకు లభించడం అదృష్టంగా యార్లగడ్డ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో 11 సంవత్సరాల తర్వాత వ్యవసాయ భూముల మెరక చేసుకునేందుకు, ఇళ్ళు నిర్మించుకునేందుకు స్థానికులకు చెరువుల్లో మట్టి ఉచితంగా ఇస్తున్నప్పటికీ కొంతమంది దాని రాజకీయం చేయటం దురదృష్టకరమన్నారు. ఎక్కడైనా మట్టి విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికి నాలుగు మండలాలు తాసిల్దార్లను ఆదేశించినట్లు యార్లగడ్డ గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ల చిన్న రామారావు, దయాల రాజేశ్వరరావు, ఆరుమళ్ళ సాంబిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జనసేన నాయకులు చిమటా రవి వర్మ, ఏఎంసి మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, కొల్లా ఆనంద్, గూడవల్లి నరసయ్య, తులిమిల్లి ఝాన్సీ, కొమ్మరాజు సుధీర్, రంగబాబు, మేడేపల్లి రమ, పలువురు అధికారులు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య లోపంపై స్పందించిన వైద్య సిబ్బంది



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా బాలాయపల్లి మండల కేంద్రంలో తేలికపాటి వర్షాలు కురవడంతో జడ్పీ హైస్కూల్ మెయిన్ గేటు వద్ద పారిశుద్ధ్యం లోప సమస్యలు తలెత్తునందున పిల్లల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు జడ్పీ హైస్కూల్ మెయిన్ గేట్ వద్ద కాలువ ఉండడంతో తేలికపాటి వర్షనికి వచ్చిన నీరు నిలువ ఉండడం ద్వారా మురికిగా తయారై ఉండడంతో స్పందించిన ప్రాథమిక వైద్య యంత్రాంగం జడ్పీ హైస్కూల్ మెయిన్ గేట్ వద్ద ఉన్నటువంటి మురికి కాలువపై బ్లీచింగ్ వేయడం జరిగింది తద్వారా కొంతమేర అనారోగ్య పరిస్థితులు తలెత్తకుండా నివారించవచ్చని డాక్టర్ వెంకటరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లీలావతి, సిహెచ్ఓ నీరజ, ఖలీద్, సూపర్వైజర్ అనురాధ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణయ్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశ వర్కర్ గీత జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇతరులు పాల్గొన్నారు.

# రాంపల్లిలో కాశిరెడ్డి నాయన 20వ వార్షికోత్సవ వేడుకలు.....







తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఈనెల 29 నుండి కాశిరెడ్డి నాయన 20వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నట్లు నిర్వహాకులు విలేకరులకు తెలిపారు. 29న ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ, శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి పూజ, శ్రీ దత్తాత్రేయ స్వామి పూజ, శ్రీ అన్నపూర్ణేశ్వరి పూజ, శ్రీ కాశి నాయన స్వామి పంచామృతాభిషేకం జరుగుచున్నట్లు వారు తెలిపారు. మరియు ఉదయము 9 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణము జరుగుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నము సాయంత్రము వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు వారు. కాశిరెడ్డి నాయనా ఆరాధనకు 400 కేజీల లడ్డును రాంపల్లి పగడిరాయి సుంకన్న కుమారుడు చిన్న లాలప్ప ( హైదరాబాద్) ఇచ్చినట్లు వారు తెలిపారు. అదేవిదంగా 122 గోమాతలను కర్నూలు జిల్లా గోనెగుండ్ల మండలం చిన్న మారేడు గ్రామానికి చెందిన పెద్ద నాగన్న కాశిరెడ్డి ఆశ్రమానికి గోవులను ఇచ్చినట్లు వారు తెలిపారు. రాత్రి 8 గంటలకు డోన్ రవితేజ టీం డి స్టూడియో ఈవెంట్స్ వారిచే డాన్స్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పై పూజ కార్యక్రమాలకు హాజరై స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు.

# చారిత్రాత్మక సంపదను కాపాడుదాం..!మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్):నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పురాతన ఆలయాలకు నూతన సొబగులు తీసుకొచ్చేందకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుంది అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయాల అభివృద్ధికి ఎండోమెంట్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్షించారు. అంతరాలయం, వెలపల వైపు ఉన్న కట్టడాలను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన పురాతన కట్టడాల స్థానంలో నూతన కట్టడాలను నిర్మించేందకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆలయానికి ఉత్తరం దిక్కున ఉన్న రథశాల పక్కన గోడను తీసివేసి.., ప్రతి వైకుంఠ ఏకదశికి భక్తులకు ఉత్తర ద్వారా దర్శనార్థం కల్పించేలా ఏర్పాట్లు చేస్తే ఎలా ఉంటుందని అధికారులతో ఎమ్మెల్యే ప్రస్తావించారు. అలానే ఆలయంలో శాస్త్ర విరుద్ధంగా ఉన్న వాటిని శాస్త్రోక్తంగా నిర్మించాల్సిన కట్టడాలను గురించి అధికారులతో



చర్చించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడారు. పల్నాడు అంటే పౌరుషాలకే కాదు.., చారిత్రాత్మక కట్టడాలకు, సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు అని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు.నియోజకవర్గంలో సత్రశాల, ఎత్తిపోతల, నాగార్జున సాగర్ కొండపై ఉన్న బౌద్ధారామాలు చరిత్రకు ఎంతో ప్రసిద్ధి చెందినవి అని ఆయన పేర్కొన్నారు. వీటి పునరుద్ధరణకు అవసమైన నిధులు కేటాయించాలని గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి,వినతిపత్రం సమర్పించామన్నారు. స్పందించిన చంద్రబాబు.. పురాతన ఆలయాలు, చారిత్రాత్మకట్టాడాలను రక్షించేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తునని ఆయన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డీఈ సిహెచ్ శ్రీనివాసులు, ఏఈ జయప్రకాశ్,ఆలయ అర్చక బృందం, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్ల మండల ఎంపీపీగా పరిమళ మనీషా సర్వసభ్య సమావేశంలో బాధ్యతలు స్వీకరణ



మాచర్ల రూరల్ రిపోర్టర్, కొరటా హరిబాబు (శుభోదయం న్యూస్) : మాచర్ల రూరల్ మండల ఎంపీపీగా పరిమళ మనీషా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జమ్మలమడక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఉన్న మనీషాను ఇంచార్జ్ ఎంపీపీగా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఇచ్చిన ప్రొసిడింగ్స్ కాపీని ఎంపీడీవో ఫణీంద్ర ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ గణంకాలను అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరించిన మనిషాను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## లేపాక్షి వైఎస్ఆర్సీపీ యువ నాయకుడు మద్ధిపి సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) హిందూపురం నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ దీపికరాజకీయాల్లో యువతను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని హిందూపురం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో యువ నాయకుడు మద్దీపీ నారాయణ రెడ్డి మనుమడు సురేష్ రెడ్డి ఘనంగా నిర్వహించి ప్రతి ఒక్కరికీ ఎల్లవేళల అండగా ఉంటామని ప్రతి ఒక కార్యకర్తకి తోడుగా ఉంటామనితెలియజేశారు.

## అసిస్టెంట్ డైరెక్టర్ డిజేబుల్ వెల్ఫేర్ సువార్త మేడమ్ ని సన్మానిస్తున్న దివ్యాంగుల నాయకులు నర్ర రమేష్



(శుభోదయం న్యూస్): అసిస్టెంట్ డైరెక్టర్ డిజేబుల్ వెల్ఫేర్ సువర్ధ మేడమ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దివ్యాంగుల నాయకులు నర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వాలు విజయవంతం జన సైనికుడు బిసి రాష్ట్ర నాయకులు నరసింహ రావు



(శుభోదయం న్యూస్) బాపట్ల: కొంతమంది బీసీ సోదరులు జనసేన సభ్యత్వాలు తీసుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్న మీ జన సైనికుడు బీసీ రాష్ట్ర నాయకులు చిరంజీవిల నరసింహరావు జై జనసేన జై పవన్ కళ్యాణ్.

## యానాదులకు న్యాయం చేయండి : ఏకశిర నరసింహారావు




(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : ఏపీ గిరిజన యానాది సేవా సంఘం గౌరవ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు బాపట్ల జిల్లా కొల్లూరు మండలం రవికింపాడు ఎస్టీ యానాది కాలనీలోని ఇల్లు 40 సంవత్సరాలు పై పడగా పెచ్చులు ఊడి సువ్వలు తప్పు తిని ఇల్లు కూలిపోయే స్థితిలో ఉన్నాయి ఒక్కొక్క ఇంటి హైట్ ఐదున్నర ఫీట్లు ఉన్నాయి ఫ్యాన్ బిగించుకోవడానికి అవకాశం లేనటువంటి ఇల్లు మొత్తం 25 వీటిపై రవికంపాడు గ్రామస్తులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాకసిరి నరసింహారావు కి చెప్పడం జరిగింది ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ కి ఏపీ గిరిజన యానాది సేవా సంఘం లెటర్ ప్యాడ్ పై ఇవ్వటం జరిగింది వెంటనే కలెక్టర్ ఆఫీసు నుండి ఎమ్మార్వో కి ఎండిఓ కి సమాచారాన్ని అందించగా వాళ్లకు ఉన్న సమస్యలు చేసి పెడతామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ ఈశ్వర్ నక్క నాగేశ్వర రావు పాలు గున్నారు.బాపట్ల జిల్లా బాపట్ల మండలం ఎస్టీ యానాది కాలనీ నేరేడుపల్లి గ్రామానికి రోడ్డు సమస్యపై స్మశానం కమ్యూనిటీ హాల్ సమస్యలపై కలెక్టర్ గారికి ఏపీ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏకశిరి నరసింహారావు రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ బొజ్జ ఈశ్వర్ బాపట్ల అధ్యక్షులు మక్కా నాగేశ్వరావు అర్జీ ఇవ్వడం జరిగింది.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన -కార్పొరేటర్ రాగం..నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శనగర్, ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని, ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సీసి రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెలుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి, రమేష్, అశోక్, పవన్ దుర్గా మాత టెంపుల్ కమిటీ మెంబర్స్, స్థానిక వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి జిల్లా ఎస్పీ డి. జానకి

ప్రజలతో పోలీసులు మర్యాదపూర్వకంగా మెలగాలని ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. శుక్రవారం మిడిల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా ఆమె వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు సలహాలుచేశారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ, సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తాము పరిశీలిస్తామని, విధుల విభజన ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలని అన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ,ఫిర్యాదుదారులందరికీ సమానంగా సేవలందించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని ఆమె అన్నారు.ఇసుక అక్రమ రవాణా, ఇతర అక్రమ

# తాజా సమాచారం..

## భూత్పూర్ "మీ సేవా" కేంద్రంగా గూడుపుఠాణి.. ! "చిలకమర్రి" భూ అక్రమాలలో వెలుగు చూసిన నిజం అక్రమాలకు దూరంగా మీసేవ సెంటర్ ను ఎంచుకున్న నిందితులు

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన ఇద్దరు పట్టేదారుల భూమిని జిపిఏ ద్వారా ఇతరులకు రిజిస్ట్రేషన్ అయిన అక్రమ వ్యవహారంలో మీసేవ కేంద్రం నిర్వాహకులు హస్తవాటం ప్రదర్శించినట్టు తెలిపారు. దాదాపు ఏడు కోట్ల రూపాయల విలువైన భూములకు సంబంధించి జిపిఎ ద్వారా రైతులకు తెలియకుండా రిజిస్ట్రేషన్ జరిగిన వ్యవహారంలో వాస్తవాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఓటిపి నెంబర్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని తదితర పత్రాల ద్వారా ధరణిలో భూములను తమ పేరుకు బదలైపు చేసుకున్న వ్యవహారంలో మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ మీసేవ కేంద్రంగా ఈ స్లాట్ బుక్ చేసినట్లు ఈతతంగంలో వెలుగుచూస్తుంది. భూత్పూర్ మీసేవ కేంద్రం కు సంబంధించి సదరు రిజిస్ట్రేషన్లలో ధరణిలో జిపిఏ చేయడానికి కొత్తపల్లి సుభాన్ రెడ్డి పేరిట రైతు కొత్తపల్లి వినోద ఓటీపీని వాడుకున్నారు. భూత్పూర్ లోని టిఎస్ బిఆర్ఎఫ్ఎంబి 085 మీ సేవ కేంద్రం ద్వారా 2024 సంవత్సరంలో ఆగస్ట్ 6న రాత్రి ఏడు గంటల 40 నిమిషాలకు ఈకేవైసి చేయించినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. దీనికి సంబంధించి మీ సేవ కేంద్రం యజమాని ప్రవీణ్ కుమార్ పేరిట ఉన్నట్లు సదురు పట్టణంలో పేర్కొనబడింది. ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన అర్కిత పూర్వక ఫిర్యాదులో మీ సేవ కేంద్రం యజమాని ఆపరేటర్లను బాధ్యులుగా చేస్తూ ఫిర్యాదు చేసిన విషయం విధితమే. తాజాగా ఈకేవైసీ జరిగిన విధానంలో భూత్పూర్ మీసేవ కేంద్రం వివరాలు వెలుగు చూడడం గమనర్హం. మొత్తం ఈ అక్రమాలలో చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి స్థానికంగా మీసేవ కేంద్రాలను వాడుకోకుండా భూత్పూర్ వద్ద ఈ అక్రమాలకు తెర లేపినట్లు అవగతం అవుతుంది..

## దాడులు చేస్తే బీసీ ఉద్యమాలు ఆగవు బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు -దన్నోజు అరవింద్ చారి

నాగర్ కర్నూల్ జిల్లా: గురువారం రాత్రి వనపర్తి నుండి స్వగ్రామం వడ్డేవాటకు వెళ్తుండగా గ్రామ శ్రీవారులో కెనాల్ బ్రిడ్జి దగ్గర కాపు కాసి దాడి చేసిన దుండగుల పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మండపడ్డారు. ఇలాంటి దాడులు పిరికిపంద చర్య అని దశాబ్దం నర బిసి ఉద్యమ చరిత్ర కలిగిన రాచాలా యుగంధర్ గౌడ్ ప్రభుత్వాల నుండి ప్రజలకు చేరవలసిన సంక్షేమ పథకాల గురించి మరియు ప్రభుత్వ పథకాలు అమలయ్యే విధంగా అధికారులు పనిచేస్తున్నారా లేదా అని వారిని ప్రశ్నించి ప్రజలకు న్యాయం చేకూరే విధంగా పని చేశారని అన్నారు. అలాగే భారత రాజ్యాంగం ద్వారా బీసీలకు అన్ని రంగాలలో సమాన వాట వచ్చే విధంగా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగంలో సమాన వాటా దక్కే విధంగా పోరాటాలు చేస్తూ రిజర్వేషన్లు ఉండాలని ఉద్యమాలు చేశారన్నారు. బీసీలను చైతన్యం చేస్తూ జనభేరి పేరు మీద గత నెలలో 20వేల మందితో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో మీటింగ్ పెట్టి రాష్ట్రవ్యాప్తంగా చరిత్ర సృష్టించారు. ఉద్యమ నాయకుడిగా, రాజకీయ నాయకుడిగా ఎదుగుతున్న సందర్భంలో ఓర్వలేని కొందరు దుండగులు అతని చంపే కుట్రలో భాగంగా అతని కారుపై దాడులు చేసి భయాందోళనలకు గురి చేశారన్నారు. ఇలాంటి వాటికి బీసీ ఉద్యమకారులు ఏనాడు భయపడబోరని ఇంతకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తారని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి శుక్రవారం రోజున వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం ముందు మాట్లాడారు.

## హెూంగార్డ్స్ విభాగానికి వులెన్ జాకెట్స్ ప్రధానం చేసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య...

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డ్స్ సిబ్బందికివర్షాకాలం మరియు చలికాలంలో విధుల నిర్వహణ కష్టం అవుతదన్న ముందు జాగ్రత్తలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిజామాబాదులోని 369 మంది హెూంగార్డ్స్ కు వులెన్ జాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం మరియు చలి కాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ వులెన్ జాకెట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని విధినిర్వహణలో కూడా క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ విభాగం ఇన్చార్జ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్ , వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## దాశరథి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...

### దేశం కోసం ప్రజల కోసం పోరాడిన మహనీయులను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయంగా నిలపాలి... దాశరథి శత జయంతి కమిటీ సభ్యులు...

తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తన పోరాడిన మహాదేవుని శతజయంతి వేడుకల్లో సందర్భంగా నిజామాబాద్ దాశరథి శత జయంతి కమిటీ అధ్యక్షులు కోనేరు సాయికుమార్, సీతయ్య , సిర్ప లింగం మరియు కమిటీ సభ్యులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ చారిత్రాత్మక కట్టడమైన ఖిల్లా రఘునాథ ఆలయంలో గల ఖిల్లా కారాగారంలో దాశరథి కృష్ణమాచార్యులుని బంధించిన జైలు గదిని సందర్శించారు.. ఈ గదిలో అప్పటి దాశరథి కృష్ణమాచార్యులు బంధించిన గదిలో అక్కడ ఏర్పాటు చేసినటువంటి అప్పటి ఫోటోలను స్థలాన్ని తిలకించారు.. ఈ సందర్భంగా దాశరథి శతయాతి కమిటీ తరపున అధ్యక్షులు కోనేరు సాయికుమార్, సిర్పా లింగం, సీతయ్య, నర్సారెడ్డిలు మాట్లాడుతూ ఈ స్థలాన్ని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పర్యాటక కేంద్రంగా, దాశరథి శృతి వనంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు... భావితరాలకు దాశరథి ఇచ్చిన పోరాట స్ఫూర్తి తెలంగాణ పౌరుషాన్ని తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసే విధంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు.. ఎప్పుడైతే మహనీయులు దేశం కోసం ప్రజల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుల గురించి నేటి యువతకు తెలుస్తుందో అప్పుడే యువత తప్పుడు దోవాలు మాని మహనీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తారని వారు తెలిపారు..

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం...

### మాజీ జెడ్పిటిసి శశిరేఖా బాలు

ప్రజా సంక్షేమాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తోందని మిడ్జిల్ మాజీ జెడ్పిటిసి శశిరేఖ బాలు విమర్శించారు. శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు మహిళల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సామాన్యుడి నడ్డివిరిచే విధంగా రూ.50లు సిలిండర్ ధర పెంచారని ఆరోపించారు. చీరలు, చిన్నారులు ఉపయోగించే పెన్సిలు, పాలపై కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధిస్తున్నదని ఆరోపించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం లో బి.ఆర్.ఎస్ పార్టీ గెలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ఆధ్వర్యంలో

## అనంతపురం జిల్లాలో భారీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు




అమరావతి: అనంతపురం జిల్లాలో భారీ పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. గిన్‌ఫ్రా ప్రెసిషన్స్ సంస్థ తిమ్మసముద్రంలో పరిశ్రమ ఏర్పాటు చేయనుంది.రూ.1,150 కోట్లతో బైమాడ్యులర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారీ యూనిట్ నెలకొల్పనుంది. ఈ పరిశ్రమకు ఎకరం రూ.8.30లక్షల చొప్పున 121.53 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమి స్వాధీనం చేసుకున్న 14 నెలల్లో ఉత్పత్తి చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. పరిశ్రమ ఏర్పాటుతో 299 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## అందరికీ అందుబాటులోకి విద్య, వైద్యం.. అదానీ కీలక ఒప్పందం



అదానీ ఫౌండేషన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడం కోసం మహారాష్ట్రకు చెందిన డీమ్డ్ యూనివర్సిటీ అయిన దత్తా మేఘ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(డీఎంఐహెచ్ఈఆర్)తో ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఒప్పందంలో వైద్య శాస్త్రంలో ఆవిష్కరణలతోపాటు ప్రజలకు అందుబాటులో వైద్యం, విద్య ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. సేవే దైవారాధన అన్న గౌతమ్ అదానీ సిద్ధాంతానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు అదానీ గ్రూప్ పేర్కొంది.దేశం ప్రగతిపథంలో నడవాలంటే నాణ్యమైన వైద్యం, విద్య అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న ధ్యేయంతో అదానీ గ్రూప్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రకు చెందిన డీమ్డ్ యూనివర్సిటీ దత్తా మేఘ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(డీఎంఐహెచ్ఈఆర్) తో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు విద్య, వైద్యానికి నైపుణ్య కేంద్రం ఏర్పాటుతో పాటు నూతన ఆవిష్కరణలు, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించనుంది.డీఎంఐహెచ్ఈఆర్ ప్రస్తుతం 15 విభాగాల్లో 5 సూపర్ స్పెషాలిటీ కోర్సులతో సహా 217 రకాల అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోంది. ఈ సంస్థ "టెంపుల్ ఆఫ్ హెల్త్ కేర్" అనే భావనతో సేవ, కరుణ అనే సూత్రాల ఆధారంగా పనిచేస్తోంది. తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో ఉండేలా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశం.ఈ మేరకు అదానీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గౌతమ్ అదానీ మాట్లాడుతూ, "ఇది మాకు ఒక గొప్ప అవకాశం. ఈ ఒప్పందం నూతన ఆవిష్కరణలకు ఒక వేదిక అవుతుంది. మేమంతా కలిసి 2047 నాటికి వికసిత్ భారత్ ను నిర్మిస్తాం అని అన్నారు. ఇక డీఎంఐహెచ్ఈఆర్ వ్యవస్థాపకులు డాక్టర్ మేఘే మాట్లాడుతూ.. " గత 35 సంవత్సరాలుగా మేము ఒక స్వయం సమృద్ధి గల సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తున్నాం. ఇది దేశ అభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. 2047 నాటికి వికసిత్ భారత్ ను నిర్మించాలనే లక్ష్యాన్ని చేరుకుంటాం" అని అన్నారు.ఈ ఒప్పందం ద్వారా అదానీ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరింతమంది ప్రజలకు చేరి గొప్ప ఫలితాన్ని అందిస్తాయని నిపుణులు ఆశిస్తున్నారు. ఈ నైపుణ్య కేంద్రం ద్వారా వైద్య విద్య మరింత అందుబాటులోకి వస్తుందని, తద్వారా దేశ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఢాకాలో దుర్గా మాత ఆలయం కూల్చివేత.. భారత్ నుంచి తీవ్ర స్పందన..



బంగ్లాదేశ్‌లో మైనారిటీలు ముఖ్యంగా హిందువుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. తాజాగా, ఆ దేశ రాజధానిలో దుర్గా మాత ఆలయాన్ని కూల్చివేశారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వచ్చింది. మరోవైపు, బంగ్లాదేశ్ అధికారులు ఈ చర్యను సమర్థించారు. ఆలయం తాత్కాలిక నిర్మాణం అని, చట్టవిరుద్ధంగా నిర్మించారని పేర్కొన్నారు."ఢాకాలోని ఖిలే?త్ లోని దుర్గా ఆలయాన్ని కూల్చివేయాలని అరాచకవాదులు నినాదాలు చేస్తున్నారని మేము అర్థం చేసుకున్నాము. తాత్కాలిక ప్రభుత్వం, ఆలయానికి భద్రత కల్పించడానికి బదులుగా, ఈ సంఘటన అక్రమ భూ వినియోగం కేసుగా చిత్రీకరించి, ఆలయాన్ని నాశనం చేశారు" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. " దీని ఫలితంగా దేవతను మరో ప్రదేశానికి తరలించే ముందు నష్టం వాటిల్లింది. బంగ్లాదేశ్ లో ఇలాంటి పునరావృతం కావడం పట్ల మేము నిరాశ చెందాము. హిందువులను, వారి ఆస్తులను మరియు వారి మత సంస్థలను రక్షించడం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ బాధ్యత అని నేను నొక్కి చెబుతున్నాను" అని జైస్వాల్ అన్నారు.

### ర్రయితే పాకిస్తాన్ సచ్చిపోయేదే.. చివరి నిమిషంలో ఇండియన్ నేవీ దాడులు ఆపేసింది..

గతేడాది ఆగస్టులో షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చారు. ఆ తర్వాత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి హిందువుల ఆస్తులు, ఆలయాలు, వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుంటూ మతఛాందసవాదులు దాడులకు పాల్పడుతున్నారు. పలు సందర్భాల్లో భారత్ తమ ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాంకాక్‌లో జరిగిన బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇద్దరు నాయకుల మధ్య జరిగిన సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, యూనస్‌తో ఈ అంశాన్ని లేవనెత్తారు.ఆలయాన్ని కూల్చివేయాలని మతోన్మాదులు డిమాండ్ చేసిన కొన్ని రోజుల్లోనే దుర్గా ఆలయాన్ని కూల్చేవారు. మూడు రోజుల్లోనే కూల్చివేత జరిగింది. పోలీసులు, సైనిక సిబ్బంది సహాయంతో బంగ్లాదేశ్ రైల్వే అధికారులు కూల్చివేతను నిర్వహించారు. ఖిల్‌ఖేట్ సర్బోజానిన్ శ్రీ శ్రీ దుర్గా మందిర్ రైల్వే భూమిలో అక్రమంగా నిర్మించబడినందున దానిని కూల్చివేశారని బంగ్లాదేశ్ రైల్వే అధికారులు చెబుతున్నారు.

## నాలుగో రోజూ ముందుకే.. 84వేలు పైకి సెన్సెక్స్




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ కొనుగోళ్లు కొనసాగుతాయన్న అంచనాలతో సూచీల లాభాల జోరు కొనసాగింది .ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 84 వేల మార్కు దాటగా.. నిఫ్టీ 25,600 ఎగువన ముగిసింది.సెన్సెక్స్ ఉదయం 83,774.45 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,755.87) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఆరంభంలో స్వల్ప ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. తర్వాత లాభాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 84,089.35 వద్ద గరిష్ఠాన్ని తాకి చివరికి 303 పాయింట్ల లాభంతో 84,058.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 88.80 పాయింట్ల లాభంతో 25,637.80 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.48గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 68.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,300 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## పంజాబ్‌లో కలకలం.. గ్యాంగ్‌స్టర్ తల్లి దారుణ హత్య

కాల్పుల కలకలం రేపింది. గ్యాంగ్‌స్టర్ జగ్గూ భగవాన్ పురియా ( తల్లి హర్జీత్ కౌర్ దారుణ హత్యకు గురయ్యారుకారులో ఉన్న ఆమెపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. బటాలా నగరంలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది.సివిల్ లైన్స్ ప్రాంతంలోని ఖాడియన్ రోడ్డులో గురువారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో హర్జిత్ కౌర్ కారులో కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. వెంటనే ఆమెను అమృత్‌సర్‌లోని ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. కాల్పులు జరిపిన ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. హంతకులను పట్టుకునేందుకు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మంత్రి సీతక్కకు మావోయిస్టుల వార్నింగ్.. లేఖపై స్పందించిన మంత్రి



మంత్రి సీతక్కకు మావోయిస్టులు హెచ్చరికలు పంపారు. సీతక్కకు వార్నింగ్ ఇస్తూ మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినా..మంత్రి సీతక్క మౌనంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు మావోలు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులను పోలీసులు, అటవీ శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. ఈ అంశంపై మంత్రి సీతక్క మాట్లాడటం లేదని విమర్శించారు.

### టీజీఈఏపీ సెట్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల.. పూర్తి వివరాలు ఇవే

కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పెసా, 1/70 చట్టాలను మంత్రి సీతక్క మరచిపోయారా%ౕ%? అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని మావోయిస్టులు స్పష్టం చేశారు. జీవో నెంబర్. 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని.. జీవో కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవోను వెంటనే రద్దు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల చేశారు.

### : మంచు ఫ్యామిలీకి కలిసొచ్చిన ఏడాది..!

మావోయిస్టుల లేఖపై మంత్రి సీతక్క స్పందించారు. ఆ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదన్నారు. అయితే లేఖలో లేని అంశాలపై ఒక రాజకీయ పార్టీ, పత్రికలు, మీడియా సంస్థలు సొంత వ్యాఖ్యానాలు చేస్తున్నాయి.. మహిళ అని చూడకుండా అసభ్య పదజాలాన్ని వాడుతూ తమ రాజకీయ కక్షను తీర్చుకుంటున్నాయి. మహిళపై అసభ్య పదజాలాన్ని వినియోగించడం ఆవేదన కలిగిస్తోంది. ఒక మహిళను పట్టుకుని సిగ్గులేదా అని రాయడం బాధేసింది. నేను ఎన్నడూ ప్రజలకు దూరంగా లేను.. వారంలో రెండు మూడు రోజులు ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను.. నన్ను ఎన్నికల్లో ఓడించాలని ఎన్నో శక్తులు పనిచేశాయి.. అవే శక్తులు ఇప్పుడు నన్ను టార్గెట్ చేస్తున్నాయి..

### టిడ్కో ఇళ్లపై గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి..

ఒక కోయ మహిళలకు జనరల్ పోర్ట్ ఫోలియో దక్కడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయి.. 75 సంవత్సరాల్లో మొట్టమొదటిసారిగా ఒక కోయ మహిళకు జనరల్ పదవి వస్తే సహించలేకపోతున్నారు.. నా వ్యక్తి గత ప్రతిష్టతను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. జీవో 49 తో అడవి బిడ్డలు నష్టపోతారని ఆ జీవోను వ్యతిరేకించాను. మా జీవితాలకు గొడ్డలి పెట్టు లాంటి జీవోను రద్దు చేయాలని కోరాను.. గిరిజన సంక్షేమ మంత్రి కాకున్నా..పార్టీలకు అతీతంగా ఎస్టీ ఎమ్మెల్యేలందరితో సమావేశమై జీవో 49 ను రద్దు చేయాలని తీర్మానించాము.. ఏ హోదాలో, ఏ స్థాయిలో ఉన్నా నేను ఆదివాసి అడవి బిడ్డనే.. వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నా జీవితం అంకితం.. ఆదివాసీలు, అణగారిన వర్గాల కోసం విపక్షంలో ఉన్నప్పుడు పోరాటాలు చేశాను..

### '55 ముక్కలుగా నరుకుతా".. భర్తను బెదిరించిన ప్రేమలో మునిగిన భార్య

అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసులకు మేలు చేసేలా అధికారాన్ని వినియోగిస్తున్నాను. అడవి బిడ్డల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లాను.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం ఘటనలు మా దృష్టికి రాగానే అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో, ప్రిన్స్ పల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ %-% పీసీసీఎఫ్ సువర్ణ తో స్వయంగా మాట్లాడాను.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు జరగకుండా చర్యలు చేపడుతామని వారు హామీ ఇచ్చారు.. ప్రతిపక్షంలోనైన అధికార పక్షంలోనైనా నాదొకటే నినాదం.. కొత్త అడవి కొట్టొద్దు.. పాత అడవిని వదిలిపెట్టొద్దు అన్నదే నా విధానం.. అప్పుడైనా ఇప్పుడైనా అదే నా పోరాటం.. నా నియోజకర్గంలో కొంతమంది అటవీ అధికారులు ఆదివాసి గుడిసెల మీద దాడి చేశారు..

### కాళ్లు పట్టుకున్నా కనికరించలేదు.. పెళ్లి తిరస్కరించినందుకు లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్..

ఘటన నా దృష్టికి రాగానే అధికారులకు ఫోన్ చేసి వెనక్కు పంపించి వేశాను.. సొంత నిర్ణయాలతో అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకుంటాము.. ప్రజలకు న్యాయం చేస్తున్నాం%ౕ% ఎక్కడ కూడా మా బాధ్యతలను విస్మరించలేదు.. ఆదివాసులు, అట్టడుగు వర్గాలు, కష్టాల్లో ఉన్న ప్రజల కోసం నిలబడతాం.. బీఆర్ఎస్ హయాంలో ఆదివాసులపై దాడులు చేశారు..ఇప్పుడు లేని ప్రేమ ఒలక బోస్తున్నారు.. చంటి పిల్లల తల్లులను జైల్లో పెట్టారు.. చెట్లకు కట్టేసి కొట్టారు%ౕ%ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పోడు సమస్యలను పరిష్కరించలేదు.. మీ హయంలో అడవిబిడ్డలకు ఇండ్లు ఇస్తే సమస్యలే ఉత్పన్నం కాకపోవు.. ఒక ఆదివాసి బిడ్డను టార్గెట్ చేశామని సంబరపడుతున్నారు..

'55 ముక్కలుగా నరుకుతా".. భర్తను బెదిరించిన ప్రేమలో మునిగిన భార్య

మావోయిస్టుల లేఖను అడ్డం పెట్టుకొని నన్ను అవమానిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు.. నన్ను ఓడించేందుకు వంద కోట్లు ఖర్చు చేశారు.. అయినా ములుగు ప్రజలు నాకు రికార్డు మెజార్టీ ఇచ్చారు.. ప్రజలిచ్చిన మంత్రి పదవితో ఏజెన్సీ ప్రజలు, పేదలను అభివృద్ధి పరుస్తున్నాము.. దేశంలో, రాష్ట్రంలో ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తోంది.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాంగంలో అనేక హక్కులు అధికారాలు పొందుపరచడంలో నెహ్రూ అంబేద్కర్ గారు ఎంతో కృషి చేసారు.. వారి వల్లే మాకు హక్కులు దక్కాయి..వాటిని పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటాను అని సీతక్క తెలిపారు.

# ముంబై పోర్ట్‌కు వచ్చిన పెద్ద షిప్.. అందులో 39 పాకిస్థాన్ కంటైనర్లు..! ఓపెన్ చేసి చూడగా అధికారులు షాక్..



పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (%ణ=×%) నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్డ్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు "ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్" అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి.

### దిగుమతి విధానాన్ని ఉల్లంఘించి..

ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవి.అయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. "రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను %ఖాజు%-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది.

### కరాచీ టూ ఇండియా వయా దుబాయ్..

దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. "ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

# జగన్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు




రెంటపాళ్ల పర్యటన కేసులో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది.కారు ప్రమాదం జరిగితే.. కారులో ఉన్నవాళ్లపై కేసు ఎలా పెడతారు? అంటూ పోలీసులను నిలదీసింది. అలాగే ఈ కేసులో తదుపరి విచారణ జరిగేదాకా ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.జూన్ 18వ తేదీన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్త మరణించాడు. జగన్ కాన్వాయ్ వల్లే అతను మరణించాడని కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు.. నిందితుల జాబితాలో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే రాజకీయ ప్రతీకారంతోనే తనపై కేసు నమోదు చేశారని, ప్రజల్ని కలవకుండా అడ్డుకునేందుకే ఈ ప్రయత్నమని పేర్కొంటూ వైఎస్ జగన్ క్వాష్ పిటిషన్ వేశారు.ఈ పిటిషన్‌తో పాటు ఇదే కేసులో వైఎస్సార్‌సీపీ నేతలు వేసిన మరో నాలుగు క్వాష్ పిటిషన్లను కలిపి హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. "కారు ప్రమాదం జరిగితే కారులో ఉన్నవాళ్లపై ఎలా కేసు పెడతారు?. ప్రమాదానికి ప్రయాణికులను ఎలా బాధ్యుల్ని చేస్తారు?. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ కుంభమేళాలో తొక్కిసలాట ఘటన జరిగింది కదా" అని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఈ క్రమంలో వాదనలు వినిపించేందుకు ప్రభుత్వ లాయర్ మరింత గడువు కోరగా.. తదుపరి విచారణను మంగళవారానికి(జులై 1వ తేదీకి) వాయిదా వేసింది. అప్పటిదాకా నిందితులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

### జగన్ క్వాష్ పిటిషన్‌లో ఏముందంటే..

మృతుడి భార్య లూర్దు మేరీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 106(1) (నిర్లక్ష్యం కారణంగా చావుకు కారకులు) ప్రకారం మొదట కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఎందుకనో.. బీఎన్ఎస్ సెక్షన్ 105 (హత్య కిందకు రాని కల్పబుల్ హోమిసైడ్), 49 (నేరానికి ప్రేరేపించడం) సెక్షన్లుగా మార్చారు.మృతుడు సింగయ్య గాయాలను చూస్తే అతడు ఆ వాహనం కిందపడి నలిగినట్లు లేదని.. పోలీసుల వాదన నమ్మదగినదిగా లేదు.ప్రమాదానికి టాటా సఫారీ వాహనం కారణమని మొదట్లో పోలీసులు తెలిపారు. ఆ వాహన యజమానిని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వాంగ్మూలాలను నమోదు చేసి, పూచీకత్తు తీసుకున్నాక బెయిల్‌పై విడుదల చేశారు.కాన్వాయ్‌లోని గుర్తుతెలియని వాహనం సింగయ్యను ఢీకొన్నట్లు గుంటూరు ఎస్పీ స్వయంగా ప్రకటించారు.నా పర్యటన(రెంటపాళ్ల) వివరాలను పోలీసులకు ముందుగానే అందజేసినా.. తగిన భద్రత కల్పించడంలో విఫలమయ్యారు.ప్రజలను కలవకుండా అడ్డుకోవాలనే రాష్ట్రప్రభుత్వం ఈ కేసు పెట్టింది.పై అంశాలను పరిగణనలోకి తీసుకొని నాపై నమోదుచేసిన కేసును కొట్టేయాలి

# మహిళలకు షాక్..
# మరోసారి పెరిగిన బంగారం ధరలు




: బంగారం ధరలు మరోసారి పెరిగాయి. శు క్రవారం స్వల్పంగా పెరుగుదల నమోదు చేశాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి.దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో ఇన్వెస్టర్లు ఒక్కసారి బంగారం వైపు మొగ్గు చూపుతుండటంతో బంగారం ధర రోజు రోజుకు పెరుగుతుంది.ప్రపంచ ధరల్లో మార్పులు, కేంద్ర బ్యాంకు బంగారం నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితం అవుతున్నాయి. గత కొన్ని ఏళ్లుగా హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండవసారి పగ్గాలు చేపట్టిన తర్వాత బంగారం ధర పెరిగింది. ఆయన తీసుకుంటున్న వరుస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా బంగారం ను సురక్షిత పెట్టుబడిగా భావిస్తున్నారు. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచేశారు. దీంతో ఇన్వెస్టర్లంతా ఒక్కసారిగా బంగారం వైపు మొగ్గు చూపుతుండటంతో బంగారం ధర రోజు రోజుకు పెరుగుతోంది.ఇక హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగింది 10 గ్రాముల ధర రూ. 83,110గా ఉంది. 24క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90., 670గా నమోదు అయ్యింది.

దేశవ్యాప్తంగా బంగారం ధరలు:

కోల్‌కతా- రూ.83,110, రూ.90,670

చెన్నై- రూ.83,110, రూ.90,670

బెంగళూరు- రూ.83,110, రూ.90,670

పుణె- రూ.రూ.83,110, రూ.90,720




## 'ట్విటర్ పిట్ట' వేలం.. భారీ ధర పలికిన లోగో

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్(ప్రస్తుతం 'ఎక్స్').. ఈ పేరు వినగానే మొదటి గుర్తుకొచ్చేంది దాని ఫేమస్ బర్డ్ లోగో. అదేనండి 'ట్విటర్ పిట్ట'.ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత దాని పేరును 'ఎక్స్'గా మార్చి శాన్ ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయం నుంచి పాత బర్డ్ లోగోను తొలగించారు. ఇప్పుడా బర్డ్ లోగోను వేలానికి ఉంచగా భారీ ధర పలికింది.ట్విటర్ బర్డ్ లోగోను ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ ద్వారా వేలంలో అమ్మకానికి పెట్టారు. ఈ వేలంలో 34,375 డాలర్లకు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.30 లక్షలు) అజ్ఞాత వ్యక్తి దీన్ని కొనుగోలు చేశారు. 12 అడుగులు 9 అడుగులు (3.7 మీటర్లు 2.7 మీటర్లు) కొలతలు, 560 పౌండ్ల (254 కిలోలు) బరువు ఉన్న ఈ బర్డ్ లోగో 34,375 డాలర్లకు అమ్ముడుపోయిందని ఆర్ఆర్ ఆక్షన్ తెలిపింది. అయితే కొన్నదెవరనేది మాత్రం వెల్లడించలేదు.ట్విటర్‌ను 2022లో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. దీని కోసం ఆయన 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అయితే, కొనుగోలు తర్వాత ప్రకటనలను నిలుపుకోవడంలో ట్విటర్ ఇబ్బందులను ఎదుర్కొంది. దీంతో ఇందులో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్లతో సహా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గణనీయంగా వెనక్కితీసుకున్నారు. ట్విటర్‌ను 'ఎవ్రీథింగ్ యాప్'గా మార్చాలన్న లక్ష్యంతో దీన్ని ఆయన 'ఎక్స్'గా మార్చేశారు. ట్విటర్‌ను 'ఎక్స్'గా మార్చేసిన తర్వాత పాత లోగోలు, జ్ఞాపికలు, ఆఫీస్ ఫర్నిచర్, కిచెన్వేర్ వంటి పలు వస్తువులను మస్క్ ఇప్పటికే వేలంలో విక్రయించేశారు. ఇలా వేలంలో భారీ ధరలు పలికిన ఇతర టెక్ వస్తువులలో యాపిల్ కంప్యూటర్ సంస్థకు చెందిన పలు వస్తువులు ఉన్నాయి. వీటిలో యాక్సెసరీస్ తో కూడిన యాపిల్ -1 కంప్యూటర్ 3,75,000 డాలర్లు, 1976 లో స్టీవ్ జాబ్స్ సంతకం చేసిన చెక్కు 1,12,054 డాలర్లు, మొదటి తరం 4 జీబీ ఐఫోన్ 87,514 డాలర్లు ధర పలికాయి.



# బంపర్ ఆఫర్ రూ. 11 కే విమానం టికెట్..
# హైదరాబాద్ నుంచే జర్నీ



: విమాన ప్రయాణం చేయాలని భావించే వారికి అదిరిపోయే న్యూస్. బెస్ట్ డీల్ అందుబాటులో ఉంది. తక్కువ ధరకే విమాన టికెట్లను పొందవచ్చు.ఎలా అనుకుంటున్నారా. అయితే ఈ విషయం తెలుసుకోవాల్సిందే. వియయాత్నంకు టూర్ ప్లాన్ చేసుకుంటున్న హైదరాబాదీలకు ఇది నిజంగా శుభవార్తే అని చెప్పవచ్చు. వియాత్నంకు ప్రముఖ విమానయాన సంస్థ వియట్ జెట్ హైదరాబాద్ నుంచి హొచిమిన్ నగరానికి ప్రత్యక్ష విమానాన్ని ప్రారంభించనుంది. మార్చి 18 నుంచి ఈ సర్వీసులను ప్రారంభం కానున్నాయి. కొన్ని కండిషన్స్ తో కూడిన ఎకానమీ క్లాస్ వన్ వే టికెట్ ధర రూ 11 నుంచి ప్రారంభం అవుతుంది. దీనికి ట్యాన్స్ అదనంగా ఉంటాయి. విమానాలు వారానికి రెండుసార్లు మంగళవారం, శనివారం ఉంటాయి. సాధారణంగా రూ. 11 నుంచి విమా ఛార్జీకి అదనంగా ప్రయాణికుడు సౌకర్య రుసుము, ఏవియేషన్ సెక్యూరిటీ రుసుము, ప్యాసింజర్ సర్వీస్ ఫీజు, యూజర్ డెవలప్ మెంట్ ఫీజు, జీఎస్టీ మొదలైనవి చెల్లించాలి.ఈ ఛార్జీలు అన్నీ కూడా ప్రయాణికులు ప్రయాణించే ఎయిర్ పోర్టు నుంచి తుది టికెట్ ధరకు జోడిస్తారు. ప్రస్తుత సందర్భంలో ప్రయాణికుడు తిరుగు ప్రయాణ ఛార్జీని సాధారణ ధరకు కొనుగోలు చేయాలి. అందువల్ల ప్యాసింజర్లు ఈ విషయాన్ని ముందే గ్రహించాలి. వియట్ జెట్ ఎయిర్ లైన్ మార్చి 24 వరకు హైదరాబాద్ నుంచి హొచిమిన్ బెంగళూరు హొచిమిన్ మార్గాల కోసం రెండు ప్రత్యేక ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. మొదటి ఆఫర్ కింద రూ. 11 ప్రారంభ ధరతో టికెట్ తీసుకోవచ్చు. దీనికి ట్యాక్స్ లు ఇతర ఫీజులు అదనంగా ఉంటాయి. ఆఫర్ లో భాగంగా టికెట్లు బుక్ చేసుకుంటే జూన్ 1 నుంచి అక్టోబర్ 15 మధ్య జర్నీ చేయవచ్చు. ప్రభుత్వ సెలవులు, ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో ఆఫర్ వర్తించదు.రెండవ ఆఫర్ విషయానికి వస్తే ఇది భారత్ వియాత్నం మార్గాల్లో ప్రయాణికులు 20శాతం వరకు డిస్కౌంట్ పొందవచ్చు. ఆఫర్ లో భాగంగా టికెట్లు బుక్ చేసుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రయాణించవచ్చు. విమాన టికెట్లను బుక్ చేసుకునేందుకు కస్టమర్ హొలీ ఇండియా ప్రోమో కోడ్ ను ఉపయోగించాలి. టిక్కెట్లు, ఇతర వివరాలు అధికారిక వెబ్ సైట్లో, వియట్ జెట్ ఎయిర్ మొబైల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి.






# టెస్లా కీలక నిర్ణయం: వేలాది కార్లపై ఎఫెక్ట్

అమెరికన్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా .. తన 'సైబర్ ట్రక్' కార్లకు రీకాల్ ప్రకటించింది. ఇప్పటి వరకు డెలివరీ చేసిన అన్ని సైబర్ ట్రక్కులలోనూ సమస్య ఉందని గుర్తించడంతో ఈ రీకాల్ ప్రకటించింది. ఈ ప్రభావానికి 46,000 కంటే ఎక్కువ కార్లు ప్రభావితమయ్యాయి. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు.. బాహ్య ప్యానెల్ విడిపోతుందనే ఆందోళనల కారణంగా ఈ రీకాల్ ప్రకటించడం జరిగింద 'నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్' వెల్లడించింది. మే 19 నుంచి వాహన యజమానులకు మెయిల్ ద్వారా రీకాల్ విషయాన్ని కంపెనీ తెలియజేయనుంది. టెస్లా సైబర్ ట్రక్ వెలుపలి భాగంలో ఉన్న స్టెయిన్‌లెస్ స్టీల్ ట్రిమ్ ప్యానెల్ విడిపోయే అవకాశం ఉంది. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఈ సమస్యను పరిష్కరించడానికి కంపెనీ సన్నద్ధమైంది. దీనికోసం వాహనదారులు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. సంస్థ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా భర్తీ చేస్తామని ఆటోమేకర్ కస్టమర్లకు హామీ ఇచ్చింది. టెస్లా.. తన సైబర్ ట్రక్ కోసం రీకాల్ ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. యాక్సిలరేటర్ పెడల్ ఇరుక్కుపోవడం, డ్రైవ్ పవర్ కోల్పోవడం, లోపభూయిష్ట విండ్‌షీల్డ్ వైపర్‌లు, ఎలక్ట్రిక్ ఇన్వర్టర్ సమస్య వంటి కారణాలతో 15 నెలల్లో పలుమార్లు రీకాల్ ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరోమారు ఈ రీకాల్ ప్రకటించడం గమనార్హం.




# మండే వేసవిలో బెస్ట్ కూలింగ్ ఇచ్చే ఏసీలు ఇవే.. తక్కువ ధర.. ఎక్కువ నాణ్యత..




బ్లూ స్టార్ 1 టన్ 3 స్టార్, వైఫై స్మార్ట్ ఇన్వర్టర్ స్లింట్ ఏసీ.. మండే వేసవి మంచి కంఫర్ట్ కావాలంటే ఈ ఏసీని కొనుగోలు చేయాల్సిందే. ఫాస్ట్ కూలింగ్ సామర్థ్యంతో ఇది వస్తుంది. రిమోట్ తో దీనిని ఆపరేట్ చేయొచ్చు. ఏఐ ప్రో టెక్నాలజీతో అవసరమైన కూలింగ్ ను అందిస్తుంది. దీని ధర అమెజాన్ ప్లాట్ ఫారంలో రూ. 32,990గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్, ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. అతి తక్కువ విద్యుత్ వినియోగంతో నాణ్యమైన కూలింగ్ ను ఇది అందిస్తుంది. దీనిలో కూడా 5 ఇన్ 1 కన్వర్టిబుల్ కూలింగ్ ఉంటుంది. దీనిలో డీజీక్యూ పెంటా సెన్సార్ ఉంటాయి. అధిక ఉష్ణోగ్రతల సమయంలో కూడా సమర్థనీయమైన కూలింగ్ ను అందిస్తుంది. 4వే స్వింగ్ సాయంతో గదంతా కూలింగ్ వి స్త రిం చ డా ని కి సాయపడుతుంది. దీని ధర అమెజాన్ లో రూ. 38,890గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్, వైఫై స్మార్ట్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. ఇది 4వే స్వింగ్ ఆప్షన్ తో మంచి కూలింగ్ ను అందిస్తుంది. చిన్న సైజున్న రూమ్ లకు ఇది చక్కగా సరిపోతుంది. వైఫై ఎనేబుల్ అయి ఉంటుంది. రిమోట్ కంట్రోల్ ద్వారా దీనిని ఆపరేట్ చేయొచ్చు. 5 ఇన్1 కన్వర్టబుల్ కూలింగ్ ను అందిస్తుంది. స్లీప్ షెడ్యూల్ ఆప్షన్ కూడా ఉంటుంది. ఎకో మోడ్ సాయంతో తక్కువ విద్యుత్ ను తీసుకుంటుంది. దీని ధర అమెజాన్ సైట్లో రూ. 37,490గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్ వైఫై ఇన్వర్టర్ స్మార్ట్ స్ప్లిట్ ఏసీ.. ఇది చిన్న గదులకు అద్భుతమైన కూలింగ్ సొల్యూషన్. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని సమర్థంగా పనిచేస్తుంది. దీనిలో టర్బో కూల్ మోడ్, డ్రై మోడ్, ఎకో మోడ్ వంటి ఆప్షన్లు ఉంటాయి. దీనిలో యాంటీ మైక్రోబియల్ ఫిల్టర్స్ ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన చల్లని గాలిని అందిస్తుంది. ఇది కూడా ఏఐ ప్రో టెక్నాలజీ సాయంతో అవసరమైన కూలింగ్ ను సమర్థంగా అందిస్తుంది. దీని ధర అమెజాన్ లో రూ. 39,490గా ఉంటుంది. బ్లూ స్టార్ 1టన్ 3 స్టార్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. ఇది యాంటీ కర్రోసివ్ బ్లూ ఫిన్ టెక్నాలజీతో వస్తుంది. ఇది 5 ఇన్ 1 కన్వర్టబుల్ ఏసీ. బిల్డ్ క్వాలిటీ చాలా నాణ్యంగా ఉంటుంది. ఇది అధిక వేడిమి గల వాతావరణం కూడా మంచి కూలింగ్ ను అందిస్తుంది. 52 డిగ్రీలప్పుడు కూడా మంచి కూలింగ్ ను అందిస్తుంది. బ్లూ స్టార్ స్మార్ట్ యాప్ ద్వారా చాలా సులువుగా దీనిని వినియోగించవచ్చు. ఏఐ ప్రో టెక్నాలజీతో అవసరమైన కూలింగ్ ను అందిస్తుంది. అమెజాన్ అలెక్సా, గూగుల్ హోమ్ వంటివి ఇంటిగ్రేట్ అయి ఉంటాయి. దీని ధర అమెజాన్ ప్లాట్ ఫారంలో రూ. 31,990గా ఉంది.







# ఈ ల్యాప్‌టాప్‌కు ఛార్జింగ్‌తో పన్లేదు..
# ఎక్కడైనా, ఎంతసేపైనా పవర్ లేకుండా వాడొచ్చు

ల్యాప్‌టాప్ లేకుండా ఒక గంట కూడా గడవని రోజులవి. ఐటీ ఉద్యోగుల నుంచి బిజినెస్‌మెన్, స్టూడెంట్స్ ఇలా ప్రతి ఒక్కరికి నిత్యవసరంగా మారింది ల్యాప్‌టాప్. ఇక సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అయితే తిండి లేకుండా ఉండగలరేమో గానీ ల్యాప్‌టాప్ లేకుండా ఉండలేరు. ఈ మధ్య వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ పెరగడం వల్ల ఇంట్లో 24 గంటలు ల్యాప్‌టాప్‌లతోనే కాపురం చేస్తున్నారు. అన్ని పనులకు అత్యంత సౌకర్య వంతంగా ఉండే ల్యాప్‌టాప్ వాడే విషయంలో చార్జింగ్ పెట్టుకోవడం ఒకటే పెద్ద సమస్య. ఇక ట్రావెలింగ్‌లో ఉన్నవాళ్లకి, ఔట్ స్టేషన్ వెళ్లేవాళ్లకి పదేపదే ల్యాప్‌టాప్ ఛాచార్జింగ్ సమస్య వేధిస్తుంది. ఇక దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది లెనోవో కంపెనీ. అసలు చార్జింగ్ పెట్టాల్సిన అవసరమే లేని అద్భుత ఆవిష్కరణ తీసుకువచ్చింది. ఇప్పటివరకు సోలార్ పవర్‌తో నడిచే చాలా వస్తువులను చూశాం. ఇకపై ఈ లెనోవో ల్యాప్‌టాప్ కూడా సోలార్ పవర్‌తో రన్ అవుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా సోలార్ ప్యానల్స్ ఫిక్స్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ల్యాప్‌టాప్ స్క్రీన్ పైన ఉండే ప్యానల్ మొత్తాన్ని సోలార్ ప్యానల్‌గా మార్చేసింది. అయితే అందరికీ వచ్చే అనుమానం ఈ ల్యాప్‌టాప్‌ను పట్టుకుని ఎండలో కూర్చోవాలా అని.? అలాంటి అవసరమే లేదు. మీ ఇంట్లోనూ, ఆఫీసులోనూ ఉండే లైటింగ్‌తోనే ఈ ల్యాప్‌టాప్ ఛార్జ్ అయిపోతుంది. తొమ్మిది గంటలు పూర్తిగా ఇన్సైడ్ లైటింగ్‌లో ఉంటే చాలు ఫుల్ ఛార్జ్ అవుతుంది. ఇక తేలికపాటి ఎండలో అయితే రెండు గంటలు ఉంటే చాలు ఫుల్ ఛార్జ్ పూర్తి అవుతుంది. పూర్తి ఎండలో పెట్టాల్సిన అవసరం లేదు. అంతేకాదు ఇది ఎప్పుడూ ఆగిపోదు. మనం పని చేస్తున్నంతసేపు ఎదురుగా లైట్ ఉంటే చాలు అక్కడి నుంచి ఛార్జ్ అవుతూ నడుస్తూనే ఉంటుంది. ఫ్రీక్వెంట్‌గా ట్రావెల్ చేసే వాళ్లకి.. క్లయింట్స్ దగ్గరికి వెళ్లి ప్రజెంటేషన్ ఇచ్చే ఎగ్జిక్యూటివ్స్‌కి, తరచుగా కూర్చున్న చోట కాకుండా అటూ.. ఇటూ తిరుగుతూ పనిచేసే వాళ్లకి ఇది మోస్ట్ యూజ్‌ఫుల్. ప్రస్తుతానికి అయితే అమెరికా, చైనా, యూరప్ మార్కెట్‌లలో లెనోవో దీన్ని ప్రవేశపెట్టింది. మరికొద్ది రోజుల్లో ఇండియా మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైతే దీని ధర రూ. 1,75,000.



